విశాలాంధ్ర

ప్రకాశం
బాపట్ల

బుధవారం 26 నవంబరు 2025 8 పేజీలు

బరితెగిస్తున్న ఇసుకాసురులు

- పరిమితికి మించి లారీల్లో ఇసుక రవాణా
- వే బిల్లులు లేకుండానే ఇసుక తోలకాలు
- ప్రభుత్వ ఆదాయానికి గండి
- అడ్డుకున్న ప్రభుత్వ యంత్రాంగాలపై రెచ్చిపోతున్న ఇసుక మాఫియా

విశాలాంధ్ర బ్యూరో - బాపట్ల : బాపట్ల జిల్లాలో ఇసుకాసురులు బరితెగిస్తున్నారు. అడ్డు అదుపు లేకుండా మనల్ని ఎవడ్రా ఆపేది అన్నట్లు అధికార పార్టీ ముసుగులో ఇసుక మాఫియా ఆరాచక శక్తులుగా మారుతున్నారు. జిల్లాలో ప్రధానంగా చీరాల, బాపట్ల, వేమూరు నియోజకవర్గాల్లో ఇసుక తవ్వకాలకు అనువైన ప్రాంతం కావటంతో ఇసుకాసురులు గద్దల్లా వాలి వందల అడుగుల లోతుల్లో ఇసుకను తవ్వుతూ తరలిస్తున్నారు.

- 10 టైర్ల లారీలో 28 టన్నుల ఇసుకను మాత్రమే తరలించాల్సి ఉండగా 50 నుంచి 60 టన్నుల ఇసుకతో అధిక వేగంతో రోడ్ల మీద వెళుతున్న పరిస్థితి కనిపిస్తుంది. మరోవైపు ఇసుక లారీలపై పట్టాలు కప్పకుండా ఉండటం వలన వెనుక వస్తున్న వాహనదారుల కళ్లల్లో ఇసుక పడి ప్రమాదాల భారిన పడుతున్న సంఘటనలు ఉన్నాయి. రోడ్లు కూడా ధ్వంసం అవుతున్నాయి.

- అధికార పార్టీ ముసుగులో మమ్మల్నీ అడుగుతారా అంటూ ఇసుకాసురులు అడ్డగోలుగా రెచ్చిపోతున్నారు. ఇటీవల కాలంలో బాపట్ల కేంద్రంకు చేరువగా ఉన్న ఓ మండలంలో పరిమితికి మించి ఇసుక తరలిస్తున్న లారీని పోలీసులు అడ్డుకోగా.. ఎందుకు ఆపుతారు.. మేము ఎవరో మీకు తెలియదా.. అంటూ లేనిపోని ఆరోపణలు చేసి దుర్భషలాడిన సంఘటన చోటు చేసుకున్నట్లు చర్చ జరుగుతుంది. రెవిన్యూ,పోలీస్, మైనింగ్ శాఖల అధికారులు ఇసుకాసురులను అడ్డుకునే ధైర్యం చేయలేకపోతున్నారంటే ఇసుకాసురుల బరితెగింపు ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చు.

- పొన్నూరుకు చెందిన ఓ వ్యక్తి ఇసుక మాఫియాలో కీలకంగా ఉన్నట్లు చర్చ జరుగుతుంది. బాపట్ల మండలంలోని ఓ గ్రామానికి చెందిన వ్యక్తికి సంబంధించిన పేరుపై ఇసుక కావాలంటూ అనుమతి తీసుకుని మరొక ప్రాంతానికి తరలిస్తున్న పరిస్థితి వెలుగులోకి వచ్చింది. ఇసుక కావాలని అనుమతి తీసుకున్న వ్యక్తికి కూడా తెలియకపోవటం కొసమెరుపు. ఇసుక మాఫియా ఎవరో ఒకరి పేరుపై అనుమతి తీసుకుంటూ ఇసుక తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నా అడిగే నాధుడు కరువైయ్యారంటూ విమర్శలు గుప్పిస్తున్నారు. ఇప్పటికైన జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ దృష్టి సారించి ఇసుకాసురుల ఆటకట్టించాలని జిల్లా ప్రజలు కోరుతున్నారు.

నైపుణ్యం ఉంటే మెండుగా ఉద్యోగావకాశాలు

పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ డి.ఆనంద్ సత్య పాల్

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : నైపుణ్యాం ఉన్నవారికి ప్రపంచవ్యాప్తంగా పెరుగుతున్న ఉద్యోగ ఉపాధి అవకాశాలు మెండుగా ఉన్నాయని పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ డి.ఆనంద్ సత్య పాల్ అన్నారు. దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో యువతకు జిల్లా సదస్సు ఉద్యోగ ఉపాధి నైపుణ్యాభివృద్ధి అవకాశాలపై జిల్లా సదస్సు స్థానిక ఎస్ఎన్పి అగ్రహారం నందు దళిత బహుజన రిసోర్స్ సెంటర్ డిబిఆర్సి ఏరియా కోఆర్డినేటర్ వి భగవాన్‌దాస్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితుల్లో ఉపాధి అవకాశాలు సంప్రదాయ రంగాలకు మాత్రమే పరిమితం కాలేదని నైపుణ్యాలు పెంచుకుంటే యువత దేశ-విదేశాల్లోనూ మంచి ఉపాధి అవకాశాలు పొందగలరన్నారు. జిల్లాలో స్కిల్ డెవలప్మెంట్ ఆఫీస్ ద్వారా అనే నియోజకవర్గ కేంద్రాలలో శిక్షణ కార్యక్రమాలు టైలరింగ్ డేటా ఎంట్రీ వంటి విభాగాలలో నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నైపుణ్యాభివృద్ధి అదనపు అధికారి చింతల రవి కిరణ్, జిల్లా పరిశ్రమల శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ ఏ సుమధురవాణి రెడ్ క్రాస్ ప్రతినిధి నారాయణ బట్టు,డిబిఆర్సి ఏరియా కోఆర్డినేటర్ నూతలపాటి శ్రీలత పాల్గొన్నారు.

ఎస్టీయూ బాపట్ల కార్యవర్గ ఎన్నిక ఏకగ్రీవం

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : ఎస్టీయూ బాపట్ల మండల శాఖ నూతన కార్యవర్గం ఏకీగ్రవంగా ఎన్నుకున్నామని ఎస్టీయూ జిల్లా అధ్యక్షులు బడుగు శ్రీనివాసరావు చెప్పారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం పిఆర్సి కమిటీని వేయాలని, 2018 పిఆర్సి బకాయిలను విడుదల చేయాలని, 2023 జూలై నుంచి పిఅర్‌సి అమలు కావలసి ఉందని ఇంతవరకు అమలు చేయలేదన్నారు. ప్రభుత్వ ఉద్యోగులకి రావలసిన ఐఅర్ ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఎస్టీయూ జిల్లా ఆర్థిక కార్యదర్శి బి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఎస్టీయూ యూనియన్ మాత్రమే ఉపాధ్యాయ సమస్యలను పరిష్కరించగలదని యూనియన్‌ని బలోపేతం చేయాలని కోరారు. ఎస్టీయూ జిల్లా ఉపాధ్యాయ వాణి కన్వీనర్ పీవి నాగరాజు మాట్లాడుతూ ఉపాధ్యాయులు సమైక్యంగా ఉండి ఉద్యమాలు చేయాలని, ఉద్యమాల ద్వారానే ఏమైనా సాధించుకోగలమన్నారు. జిల్లా అదనపు ప్రధాన కార్యదర్శి ఎన్‌బి సుభాని మాట్లాడుతూ టీచర్లను బోధనకే పరిమితం చేయాలని, బోధ నేతర పనులు నుంచి విముక్తి కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర కౌన్సిలర్ జి.ఉదయ్ శంకర్ మాట్లాడుతూ డిఎ ఎరియర్స్‌ను, పిఎఫ్ లోన్స్‌ను, ఏపీజిఎల్‌ఐ లోన్స్, రిటైరైన ఉపాధ్యాయుల బకాయిలను విడుదల చేయాలని, కోవిడ్‌లో చనిపోయిన ఉపాధ్యాయుల కుటుంబాలకు కాంపాన్ సేటివ్ ఉద్యోగాలు కల్పించాలన్నారు. అనంతరం ఎస్.టి.యు మండల శాఖ అధ్యక్షునిగా ఏవి.నారాయణ, ప్రధాన కార్య దర్శిగా పీలా శివాంజనేయులు, ఆర్థిక కార్యదర్శిగా యడం కోటేశ్వరరావు, గౌరవ అధ్యక్షునిగా చెల్లి రత్నరాజు ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు.

అలరించిన రాష్ట్రస్థాయి యోగాసన పోటీలు

విశాలాంధ్ర - జె.పంగులూరు :

అరవై తొమ్మిదవ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ 2025-26 రాష్ట్రస్థాయి యోగాసన పోటీలు 25వ తేదీ వరకు అట్టహాసంగా జరిగాయి. రాష్ట్రంలోని 13 జిల్లాల నుండి 450 మంది పోటీదారులు పాల్గొని వివిధ విభాగాలలో యోగాసనాలతో పోటీపడి అద్భుతమైన ఆసనాలతో బాలబాలికలు వీక్షకులను అలరించారు. మంగళవారం అండర్ 19 విభాగంలో పోటీలు జరగగా గెలుపొందిన వారి వివరాలు విభాగాల వారీగా యోగాసన ఫెయిర్ పోటీలలో బాలుర విభాగంలో మొదటి స్థానంలో తూర్పుగోదావరికి చెందిన టి సంపత్ కుమార్ ఎస్ సూర్యహర్షి కుమార్‌లు నిలువగా ద్వితీయ స్థానంలో అనంతపురం జిల్లాకు చెందిన వి.రామ్‌చరణ్ పి.తరుణ్ కుమార్ సాధించగా తృతీయ స్థానంలో కర్నూలు జిల్లాకు చెందిన పి.చరణ్ ఎస్.కె సోహిల్ నిలిచారు. ఆర్టిస్ట్ యోగాసన పోటీల బాలికల విభాగంలో మొదటి స్థానంలో విశాఖపట్నం జిల్లాకు చెందిన ధనలక్ష్మి ద్వితీయ స్థానంలో చిత్తూరు జిల్లాకు చెందిన దీపిక తృతీయ స్థానంలో విజయనగరం జిల్లాకు చెందిన శ్రావణి నిలిచారు లి ఆర్టిస్ట్ యోగాసనా ఫెయిర్ పోటీల బాలికల విభాగంలో ప్రథమ స్థానంలో విశాఖపట్నం జిల్లాకు చెందిన పి.రామసాహితి పి.లక్ష్మి సాహిత్య నిలవగా ద్వితీయ స్థానంలో ప్రకాశం జిల్లాకు చెందిన వై ముకుంద శ్రావ్య వై.తమ్రిన్ తృతీయ స్థానంలో పశ్చిమగోదావరి జిల్లాకు చెందిన ఎస్ హేమశ్రీ నిలిచారు. వేదమిక్ యోగాసన పెయిర్ పోటీలు బాలికల విభాగంలో మొదటి స్థానంలో విశాఖపట్నం జిల్లాకు చెందిన కే హారిక బి సంధ్య ద్వితీయ స్థానంలో తూర్పుగోదావరి జిల్లాకు చెందిన పీడీ తనుశ్రీ జి ఆర్ సౌజన్య తృతీయ స్థానంలో పశ్చిమగోదావరికు చెందిన ఎస్ఎల్ ప్రసన్న ఏ యల్ మంజుల నిలిచారు.

ట్రెడిషనల్ యోగాసన పోటీలు బాలుర విభాగంలో మొదటి స్థానంలో కృష్ణాజిల్లాకు చెందిన ఏ మనోహర్ ద్వితీయ స్థానంలో చిత్తూరు జిల్లాకు చెందిన లలిత్ కుమార్ తృతీయ స్థానంలో అనంతపురం జిల్లాకు చెందిన ఎం.అశోక్ కుమార్ నిలిచారులి ఆర్టిస్టిక్ యోగాసనా పోటీలు బాలుర విభాగంలో మొదటి స్థానంలో విశాఖపట్నం జిల్లాకు చెందిన కార్తిక్ వేద శివానంద్ ద్వితీయ స్థానంలో అనంతపురం జిల్లాకు చెందిన చేతన్‌గౌడ్ తృతీయ స్థానంలో కర్నూలు జిల్లాకు చెందిన ఎం రెడ్డి శంకర్ నాయక్ నిలిచారు. ఈ రాష్ట్రస్థాయి పోటీలలో విజేతలుగా నిలిచిన ఈ బాల బాలికలు జాతీయస్థాయి పోటీలలో పాల్గొంటారని పోటీల నిర్వహణ అధికారి చందలూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు గిరిజ తెలిపారు. కార్యక్రమంలో 13 జిల్లాల యోగాసన కోచ్‌లు పిడిలు పాల్గొన్నారు.

వైద్య విద్యను నిర్వీర్యం చేస్తున్న చంద్రబాబు

విశాలాంధ్ర-పొన్నలూరు : ప్రభుత్వ వైద్య విద్యను పేద ప్రజలకు అందకుండా ప్రైవేటీకరణ పేరుతో సీఎం చంద్రబాబు నిర్వీర్యం చేస్తున్నారని వైఎస్సార్‌సీపీ వింగ్ అర్బిట స్టేట్ కార్యదర్శి పిల్లి తిరుపతిరెడ్డి అన్నారు. కూటమి ప్రభుత్వం కుట్రలో భాగంగా ప్రభుత్వ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైఎస్సార్‌సీపీ చేపట్టిన కోటి సంతకాల సేకరణ కార్యక్రమం కే అగ్రహారం పంచాయతీలో మంగళవారం నాడు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ రాష్ట్రంలోని పేద విద్యార్థులకు వైద్య విద్యను అందుబాటులోకి తేవాలన్న సంకల్పంతో మాజీ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ఏర్పాటు చేస్తే నేడు సీఎం చంద్రబాబు నాయుడు ప్రభుత్వ వైద్య విద్యను పీపీపీ పేరుతో తన అనుచరులకు, కార్పొరేటర్లకు దోచిపెడుతున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో పల్నాటి వెంకటేశ్వర రెడ్డి రామకృష్ణ మహేష్ పలువురు వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

బావాజిపాలెంలో రైతన్న మీకోసం సర్వే

విశాలాంధ్ర - నిజాంపట్నం : రైతన్న మీకోసం సర్వేకు రైతులు సహకరించాలని ఎంపీడీవో ఎన్.నాగలక్ష్మి కోరారు. మంగళవారం నిజాంపట్నం మండలం బావాజిపాలెం గ్రామంలో నిర్వహించిన రైతన్న మీకోసం సర్వే కార్యక్రమాన్ని ఎంపీడీవో ఎన్.నాగలక్ష్మి ప్రత్యక్షంగా పర్యవేక్షించారు.తొలత రైతన్న మీకోసం కరపత్రాలను ఎంపీడీవో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం అమలు చేస్తున్న వివిధ పథకాల వివరాలు, శాస్త్రీయ సాగు పద్ధతులు, పంటల సంరక్షణకు సంబంధించిన సూచనలు, సాగు సాంకేతికతలపై రైతులకు ఎంపీడీవో అవగాహన కల్పించారు.సర్వే ద్వారా వచ్చిన సమాచారం రైతుల సంక్షేమానికి, భవిష్యత్ వ్యవసాయ ప్రణాళికలకు ఉపయుక్తమవుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నజీర్ అహ్మద్, సచివాలయం సిబ్బంది, తెలుగుదేశం పార్టీ నాయకులు గాలి వాసు, షేక్ మీరా, గ్రామ పెద్దలు, రైతులు పాల్గొన్నారు.

రైతన్న - మీకోసం క్యాంపెయిన్

కార్యక్రమాన్ని పర్యవేక్షించిన తహసీల్దార్, వ్యవసాయ అధికారి

విశాలాంధ్ర - తర్లుపాడు : మండలంలోని సూరేపల్లి, తుమ్మల చెరువు, కలుజువలపాడు గ్రామాలలో మంగళవారం రైతన్న మీకోసం సిబ్బంది చేస్తున్న సర్వేను సమర్థవంతంగా నిర్వహించాలని తర్లుపాడు మండల తహసీల్దార్ కేకే కిషోర్ కుమార్ సిబ్బందిని ఆదేశం చారు. ఈ సందర్భంగా తర్లుపాడు మండల వ్యవసాయ అధికారి పి జ్యోష్నాదేవి మాట్లాడుతూ ఆండ్రాయిడ్ ఫోన్ ఉన్న ప్రతి రైతు తప్పనిసరిగా ఏపీఏఐఎంఎస్ యాప్ ను డౌన్లోడ్ చేసుకోవాలని సూచించారు. ఈక్రాప్‌లో నమోదైన ప్రతి రైతు ఏపీఏఐఎంఎస్ సర్వే, వ్యవసాయ యాంత్రికరణ సర్వేలో నమోదు చేసు కోవాలని తెలిపారు.వ్యవసాయ శాఖ సిబ్బంది త్వరితగతిన ప్రతి రైతు సమగ్ర సమాచారాన్ని పొందుపరచాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సిబ్బంది జిలానీ, మల్లికార్జున, సుస్మిత, శ్వేత, మేరీమని, ఏఈఓ దేవేంద్ర ,రైతులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం

విశాలాంధ్ర - పెద్దారవీడు : మండలంలోని సుంకేసుల గ్రామంలోని సచివాలయంలో సుంకేసుల సర్పంచి గుడ్డిపోగు రమేష్ ఆధ్వర్యంలో మార్కాపురానికి చెందిన జిబిఆర్ ఆస్పత్రి (గజ్జల) ఉచిత వైద్య శిబిరం ఘనంగా నిర్వహించారు. ఈ శిబిరంలో డాక్టర్లు పాల్గొని మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టామని ఆయన తెలిపారు.ఈ శిబిరంలో ముఖ్యంగా మోకాళ్ల నొప్పులు,కీళ్ల నొప్పులు, నడుము నొప్పులు, వంటి ఎముకల కీళ్లకు సంబంధించిన సమస్యలకు ప్రత్యేక వైద్య పరీక్షలు నిర్వహించారు. దీంతోపాటు సాధారణంగా వచ్చే జనరల్ బిపి (రక్తపోటు),షుగర్ (మధుమోహం) విషజ్వరములు వంటి సమస్యలకు కూడా వైద్య పరీక్షలు నిర్వహించి తగిన సలహాలు సూచనలు ఇచ్చామని ఈ శిబిరంలో పరీక్షించుకున్న రోగులకు ఉచితంగా మందులు పంపిణీ చేశామని స్థానికులు పెద్ద సంఖ్యలో ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకున్నారని,ఈ వైద్య శిబిరం ద్వారా దాదాపుగా 160 మందికి పైగా ఉచితగా మందులు వైద్య సేవలు అందజేశామన్నారు.

రైతాంగ, కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనను జయప్రదం చేయండి

- సంయుక్త కిసాన్ మోర్చా, కేంద్ర కార్మిక సంఘాల నేతల పిలుపు

విశాలాంధ్ర - ఒంగోలు : కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న రైతాంగ, కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా సంయుక్త కిసాన్ మోర్చా కేంద్ర సమితి, కేక్ యూనియన్ ల జేఏసీ ఇచ్చిన దేశవ్యాప్త నిరసనల పిలుపుమేరకు జిల్లా కేంద్రమైన ఒంగోలులో ఈనెల 26వ తేదీన చేపట్టే నిరసన బైక్ ర్యాలీని జయప్రదం చేయాలని సంయుక్త కిసాన్ మోర్చా నేతలు, కేంద్ర కార్మిక సంఘాల నేతలు ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం 2021డిసెంబర్ 9వ తేదీన ఇచ్చిన హామీల ప్రకారం సీటు ప్లస్ 50 ప్రకారం పంటలకు మద్దతు ధర కల్పించి చట్టం చేయాలని డిమాండ్ చేశారు, పంటల సేకరణ, ప్రాసెసింగ్, విలువ జోడింపు, అమ్మకాలపై మిగులుతో రైతులకు వాటా వచ్చే విధంగా రూపొందించాలన్నారు. బుధవారం ఉదయం 10 గంటల 30 నిమిషాలకు ఒంగోలులోని కర్నూల్ రోడ్డు ఫ్లైఓవర్ బ్రిడ్జి వద్దనుండి నిరసన బైక్ ర్యాలీ ప్రారంభమై ఆర్టీసీ బస్టాండ్, అద్దంకి బస్టాండ్, బాపూజీ మార్కెట్ కాంప్లెక్స్, పాత మార్కెట్ సెంటర్, కొత్తపట్నం బస్టాండ్ మీదుగా, చర్చి సెంటర్, కలెక్టరేట్ వరకు బైక్ ర్యాలీ కొనసాగుతుందని, ప్రజలు విరివిగా పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సంయుక్త కిసాన్ మోర్చా జిల్లా కన్వీనర్ చుండూరి రంగారావు, ఏపీ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వడ్డే హనుమారెడ్డి, ఏపీ రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పమిడి వెంకట్రావు, ఏపీ రైతు కూలీ సంఘం జిల్లా కార్యదర్శి ఎస్ లలిత కుమారి, అఖిల భారత రైతు కూలీ సంఘం జిల్లా నాయకులు కోదూరి నాంచార్లు, కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు కొండగుంట సుబ్బారావు, రెడ్ స్టార్ కార్మిక, కర్షక సంఘం నాయకులు భీమవరపు సుబ్బారావు, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్తకోట వెంకటేశ్వర్లు, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ రమేష్, ఏఐఎఫ్టియు జిల్లా నాయకులు ఎం ఎస్ సాయి, ఐఎఫ్టియు జిల్లా నాయకులు ఆర్ మోహన్ ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు.

రైతుల సంక్షేమానికే 'రైతన్న మీకోసం'

విశాలాంధ్ర - సింగరాయకొండ : రైతుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన రైతన్న మీకోసం అనే కార్యక్రమం సింగరాయకొండ మండలంలోని గ్రామాల్లో జిల్లా వ్యవసాయ అధికారి ఎస్ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు.ఇందులో భాగంగా సదరు మండల పరిధిలోని పాకల గ్రామంలో జరిగిన రైతన్న మీకోసం కార్యక్రమానికి ఆయన హాజరై అక్కడ రైతులకు ఐదు విధానాలతో కూడిన కార్యాచరణ గురించి రైతులకు వివరించారు.నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటలు, అగ్రిటెక్ ద్వారా 100% రాయితీపై ఎస్సీ ఎస్టీలకు 80 శాతం రాయితీపై ఓసి బీసీలకు డ్రిప్ పరికరాలు ఇవ్వడం ప్రభుత్వం ఏర్పాటు చేసిందని, డ్రోన్ పరికరం ద్వారా పురుగుమందులను పిచికారి చేయడం వలన పెట్టుబడికి అయ్యే ఖర్చు తగ్గుతుందని, ప్రకృతి వ్యవసాయం చేయడం వలన కలిగే ఉపయోగాలు, ద్రవజీవామృతం ఘనజీవా మృతం ఎలా పిచికారి చేయాలో రైతులకు తెలియ జేశారు. అదే విధంగా మండల వ్యవసాయ అధి కారి టీ పూర్ణ చంద్రరావు మాట్లాడుతూ వరి పై ఆకు ముడుత పురుగు నివారణకు సమగ్ర సస్య రక్షణ కింద తాడుతో లాగడం వల్ల పురుగులను కొంత వరకు అధిగ మించవచ్చని రైతులకు తెలి పారు. ఈ కార్యక్రమం లో వ్యవసాయ విస్తరణ అధికారి షేక్ నజ్మా షమిలా బేగం గ్రామ వ్యవ సాయ సహాయకులు అరుణ్, భవాని , ఫిషరీ అసిస్టెంట్ , జె డ్బి ఎన్ఎఫ్ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

గృహప్రవేశ కార్యక్రమంలో గొట్టిపాటి లక్ష్మీ - లలిత్ సాగర్ దంపతులు

విశాలాంధ్ర - దర్శి : దర్శి పట్టణం, కురిచేడు రోడ్డు లో ఉల్లి రాములు గృహప్రవేశ కార్యక్రమం లో దర్శి తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ - లలిత్ సాగర్ దంపతులు పాల్గొని సత్యనారాయణ స్వామి వ్రత కార్యక్రమం లో పూజా కార్యక్రమంలో నిర్వహించారు. ఈ కార్యక్రమం లో దర్శి మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, దర్శి మున్సిపల్ వైర్మన్ దారం నాగవేణి - సుబ్బారావు, దర్శి పట్టణ టిడిపి అధ్యక్షులు చిన్నా, వివిధ హోదాల్లో ఉన్న టిడిపి నాయకులు, కూటమి శ్రేణులు పాల్గొన్నారు.

30న సీబీజడ్ 125వ వార్షికోత్సవ వేడుక

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : ఘన చరిత్ర కలిగిన సెంటినరీ బాప్టిస్టు సియోను దేవాలయం వద్ద అసోసియేట్ సంఘకాపరి రెవ. డి.యం. రాహుల్ దేవ్ అధ్యక్షతన సంఘ పెద్దలతో కలిసి సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి సంఘ కాపరి రెవ.యం. పవిత్ర కుమార్ హాజరై సి.బి.జడ్.చర్చి 125వ వార్షికోత్సవ పండుగను పురస్కరించుకొని ఈనెల 30వ తేదీన ఉదయం 10 గంటలకు చర్చి వార్షికోత్సవం ఉంటుందని క్రైస్తవులు క్రైస్తవ యాత్రలు ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 125 సంవత్సరాల ఘన చరిత్ర కల్గిన సంఘమని ఆయన చెప్పారు. క్రైస్తవ సమాజాన్ని చైతన్యపరచి ఆధ్యాత్మిక ఎదుగుదలకు ఎంతగానో దోహదప డిందన్నారు. 1900 సంవత్స రంలో స్థాపించబడిన ఈ సం ఘం బాపట్ల పట్టణంలో మొట్ట మొదటి క్రైస్తవ సంఘం రూపు దిద్దుకొని, గ్రామ నడిబొడ్డులో ఒక ల్యాండ్ మార్క్ గా ఏర్పడి మిషనరీలు, సంఘ కాపరులు, సంఘ పెద్దలు, సంఘస్థుల సహకారము ఎంతగానో అభి వృద్ధి చెందింద న్నారు.1882 సంవత్సరంలో రెవ. బుల్లార్డ్ దంపతులు అమెరికా దేశం నుంచి వచ్చి బడుగు బలహీన వర్గాలను వారిని దగ్గరకు తీసి కొని వారికి విద్య, వైద్య, ఆహార, అధ్యాత్మిక సౌక ర్యా లను కల్పించి పరిశుభ్రత, ఆర్థిక స్వాంత్ర్యతతో పాటు ఉన్నత విద్యావంతులుగా తీర్చి విద్యార్థి చెప్పారు. 125 సంవత్సరాల పండుగలో వారిని స్మరించుకొంటు వారి సేవలను కొనియాడటం ఎంతో అవసరం ఉందని క్రైస్తవ సమాజానికే కాకుండా బాపట్ల పట్టణములో బ్యాంకింగ్ సిస్టమ్, వైద్య సదుపాయాలు, డ్రైనేజ్ సిస్టమ్ పరిశుభ్రత, వాటర్ మేనేజ్మెంట్, విద్య, వ్యవసాయమెళుకవలు వంటి అంశాలను బాపట్ల పురజనులకు అందిం చిన ఘనత వారిదే అన్నారు.ఈ కార్యక్రమములో సంఘ కార్యదర్శి జె. క్రిష్టఫర్,ప్రోగ్రామ్ కమిటి చైర్మన్ జె.ఎస్. హెర్బర్ట్, సిహెచ్ చిట్టి బాబు, ఇస్సాకు, జాన్సన్,యం.రత్న కుమార్, జె.రత్న కుమార్ తదితర పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

మూగజీవాలపై విష ప్రయోగం

పది కోళ్లు మృత్యువాత

విశాలాంధ్ర - కంభం : మండలంలోని ఎర్రబాలెం గ్రామానికి చెందిన నల్లబోతుల మస్తాన్ కు చెందిన పది కోళ్లు మృత్యువాత పడ్డ సంఘటన మంగళవారం రాత్రి జరిగింది. బాధితుడు నల్ల బోతుల మస్తాన్ సమాచారం మేరకు గ్రామంలో తనపై కక్ష ఉన్న ఎవరో కోళ్లకు మందు వేసి చంపినారని ఆరోపించారు. ఒక కోడి 1500 వరకు పలుకుతుందని సుమారు రూ. పదిహేను వేలు నష్టం జరిగిందని వాపోయాడు. మూగజీవాలపై ఇలాంటి ఘాతుకానికి పాల్పడడం చాలా దారుణమని పేర్కొన్నాడు. కూలీనాలీ చేసుకొని కోళ్లను పెంచుకొని బ్రతుకుతున్న తమపై ఓర్వలేని కొందరు ఇలా నోరులేని కోళ్ల ను విషమిచ్చి చంపడం దారుణమని బోరున విలపించాడు. స్థానిక సచివాలయంలో ఫిర్యాదు చేసేందుకు వెళ్తే మహిళ పోలీస్ లేరని బుధవారం ఉదయం వస్తారని గ్రామస్తుల సమాచారం మేరకు చేసేదిలేక బాధితుడు నల్ల బోతుల మస్తాన్ దిగాలు చెందాడు. అధికారులకు తనకు న్యాయం చేయాలని కోరాడు.

రాష్ట్ర స్థాయి హేమర్ త్రోలో కాంస్య పతకం సాధించిన పూజిత

విశాలాంధ్ర - వేటపాలెం : స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ఆధ్వర్యంలో వినుకొండలో ఈ నెల 24, 25 తేదీలలో నిర్వహించిన అండర్-17 రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలలో పందిళ్ళపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని అబ్బు పూజిత ప్రతిభ కనబరచి హేమర్ త్రో విభాగంలో కాంస్య పతకం సాధించింది. విద్యార్థిని విజయంపై పాఠశాల ప్రధానోపాధ్యాయులు తలమల దీప్తి సంతోషం వ్యక్తం చేస్తూ, పూజిత రాష్ట్రస్థాయిలో మరిన్ని విజయాలు సాధించే సామర్థ్యం కలిగిన క్రీడాకారిణి అని తెలిపారు. ఈ విజయంలో కోచ్‌గా మార్గనిర్దేశం చేసిన పి.ఈ.టి. తోట వెంకటేశ్వరరావు పాత్రను ఆమె ప్రత్యేకంగా ప్రస్తావించారు. పూజిత విజయంపై స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ చీరాల డివిజన్ కోఆర్డినేటర్ కర్ణ నాగేశ్వరరావు, స్టాఫ్ సెక్రటరి బుద్ధి మోహనరావు, శంఖం లలిత పరమేశ్వరి, ఉపాధ్యాయులు, విద్యార్థులు అభినందనలు తెలిపారు.

మహిళలు జీవనోపాధిని బలోపేతం చేయాలి

విశాలాంధ్ర - పర్చూరు : స్థానిక వెలుగు కార్యాలయం నందు మంగళవారం నయీ చేతన్ 4.0 ముందడుగు కార్యక్రమంలో భాగంగా జెండర్ వివక్షతకు వ్యతిరేకంగా జాతీయ ప్రచారం ర్యాలీ, సమావేశం జరిగినది.కార్యక్రమం 2025 నవంబర్ నుండి 23 డిసెంబర్ 2025 వరకు ప్రతి గ్రామంలో షెడ్యూలు వారీగా కార్యక్రమం జరుగుతుంది. ప్రతి మహిళ జీవనోపాధి నీ బలోపేతం చేయడం, ఆర్థిక సాధికారిత ప్రేరణ శక్తులుగా బలోపేతం చేయడం స్త్రీ పురుషులు సమానత్వాన్ని ప్రతిబింబించే జీవనోపాదుల అవగాహన కల్పించాలన్నారు. కులమత భేదం లేకుండా అందరూ సమానంగా ఉండే విధంగా గ్రామాలలో ప్రచారం జరిగే విధంగా చూడాలని సమావేశంలో ఏపిఎం రామకృష్ణ తెలిపారు. తదనంతరం అన్ని గ్రామ సంఘాలనుండి హాజరు అయిన మహిళలతో ర్యాలీ నిర్వహించి మానవహారంగా ఏర్పడి జెండర్ ప్లకార్డులతో నినాదాలు మరియు ప్రతిజ్ఞ చేయడం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సీనియర్ సహాయకులు నారాయణ, ఐసిడిఎస్ సూపర్ వైజర్ దీప, సిసిలు శ్రీనివాస మూర్తి, విజయ్ కుమార్,నరసింహారావు, అకౌంటెంట్ రూప్సీ రాణి, గ్రామ సంఘాల సభ్యులు హాజరైయ్యారు.

తక్కెళ్ళపాడులో పొలం పిలుస్తోంది

విశాలాంధ్ర - జె.పంగులూరు : మండలంలోని తక్కెళ్ళపాడు, కొప్పెర పాడు గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించగా ఈ సమావేశంలో వ్యవసాయ అధికారి డి సుబ్బారెడ్డి పొలం పిలుస్తుంది కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అయిన అధునాతన పద్ధతులను ఉపయోగించి తక్కువ పెట్టుబడితో అధిక ఆదాయం పొందడం గురించి వివరించి ప్రతి ఒక్కరూ భూసార పరీక్షల ఆధారంగా పంటలకు ఎరువులు వాడవని సమగ్ర ఎరువుల యాజమాన్య పద్ధతులను పాటించుట ద్వారా భూసారం పెరిగినని,పంటపై పురుగుమందులు, ఎరువుల వాడకం తగ్గించవచ్చని సూచించారు. అదేవిధంగా రైతన్న మీకోసం కార్యక్రమంలో పంచ సూత్రాలను రైతులకు వివరించి వాటి వల్ల కలిగే ఉపయోగాలు గురించి తెలిపి ఈనెల 29 వరకు ఇంటింటికి రైతన్న మీకోసం కార్యక్రమం గురించి రైతులకి వివరించుటకు మండలంలోని అన్ని రైతు సేవ కేంద్రాల సిబ్బంది తిరుగుతున్నారని, కార్యక్రమాలు గురించి అవగాహన చేసుకోవాల్సిందిగా వ్యవసాయ అధికారి డి.సుబ్బారెడ్డి తెలిపారు. ఈ సమా వేశంలో కొప్పెరపాడు సర్పంచి ఎనక శ్రీనివాసరావు పాల్గొన్నారు.

వైసీపీ వార్డు కన్వీనర్లు నియామకం పూర్తి

డాక్టర్ ఈవూరి గణేష్

విశాలాంధ్ర - రేపల్లె : మాజీ ముఖ్యమంత్రి వైఎస్ఆర్సిపి అధ్యక్షుడు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాలకు అనుగుణంగా రేపల్లె పట్టణంలోని 28 వార్డుల్లో వైసీపీ పార్టీ తరపున వార్డుల్లో కన్వీనర్లను నియమించినట్లు రేపల్లె నియోజకవర్గ వైసిపి ఇన్చార్జ్ డాక్టర్ ఈఊరి గణేష్ చెప్పారు. మంగళవారం పట్టణంలోని వైసిపి కార్యాలయంలో వార్డు కన్వీనర్ల నియామక సమావేశం జరిగింది. ఒకటో వార్డు కన్వీనర్ జి.గోపి, రెండో వార్డ్ కన్వీనర్, జి విజయ్ ఆనంద్, మూడో వార్డ్ కన్వీనర్ సిహెచ్ శ్రీనివాసరావు, ఐదవ వార్డు కన్వీనర్ ఎన్ కోటేశ్వరావు, ఆరో వార్డ్ కన్వీనర్ డాక్టర్ ఎతిక్, ఏడవ వార్డు కన్వీనర్ ఎస్ గోపి, ఎనిమిదో వార్డు కన్వీనర్ డి నవ్య, 9వ వార్డు కన్వీనర్, పి పృధ్వి, పదో వార్డ్ కన్వీనర్ వి.అంజిబాబు, 11వ వార్డు కన్వీనర్ డి శివశంకర్, 12వ వార్డు కన్వీనర్ ఎన్ పవన్ తేజ, 13వ వార్డు కన్వీనర్ కేవస్ రామకృష్ణ, 14వ వార్డు కన్వీనర్ బి.వెంకటేశ్వరరావు, 15 వార్డు కన్వీనర్ ఏ.ప్రదీప్, 16 అవార్డు కన్వీనర్ ఎం.వసంతరావు, 18వ వార్డు కన్వీనర్ డి.రాంబాబు, 19వ వార్డు కన్వీనర్ సముద్రాల ప్రభు కిరణ్, 20వ వార్డు కన్వీనర్, పంతగాని రమేష్, 21వ వార్డు కన్వీనర్ ఎస్కే ఖాదర్బాషా, 22వ వార్డు కన్వీనర్ తోట శివ వెంకటకృష్ణ, 23వ వార్డు కన్వీనర్ కృష్ణారెడ్డి, 24వ వార్డు కన్వీనర్ ఎస్ పనింద్ర, 25వ వార్డు కన్వీనర్ కరేటి శేషగిరిరావు, 26 వార్డు కన్వీనర్ ఎస్.కె కుర్దుష్, 27వ వార్డు కన్వీనర్ ఎస్కే గౌస్ భాష, 28వ వార్డు కన్వీనర్ కె శివన్నా రాయణలను నియమించినట్లు డాక్టర్ ఈవూరి గణేష్ చెప్పారు. వీరందరూ వార్డు ప్రజల కోసం, పార్టీ కోసం అంకితభావంతో కృషి చేస్తారని వార్డు ప్రజలు వారికున్న సమస్యలను కన్వీనర్లతో చర్చించవచ్చునని వివరించారు.

గడువు పెంపు దివ్యాంగులకు ఉపశమనం

విశాలాంధ్ర - చీరాల : అర్హులైన దివ్యాంగులకు త్రిచక్ర మోటారు వాహనాల కోసం ప్రభుత్వం ఆన్లైన్ దరఖాస్తులు స్వీకరిస్తుండగా అవసరమైన డాక్యుమెంట్లు సమయానికి అందుబాటులో లేక చాలామంది దరఖాస్తులు చేయలేకపోయారు. ఈ సమస్యను దృష్టిలోకి తీసుకుని ప్రభుత్వం గడువును ఈ నెల 30 వరకు పెంచింది ఈ నిర్ణయాన్ని స్వాగతిస్తూ నవ్యాంధ్ర వికలాంగుల హక్కుల సేవా సమితి రాష్ట్ర అధ్యక్షుడు షేక్. కాలేషా మాట్లాడుతూ దివ్యాంగుల ఇబ్బందులనులి ప్రభుత్వం వెంటనే గుర్తించి గడువు పెంచిన తీరు అభినందనీయం అన్నారు.ఆన్లైన్ నిబంధనల్లో కొన్ని కఠినతలు ఉన్నాయి. భవిష్యత్తులో వాటిని సరళతరం చేయాలని సూచించారు.గ్రామీణ ప్రాంతాల దివ్యాంగులకు డాక్యుమెంట్లు సమకూర్చుకోవడంలో ఇంకా సౌకర్యాలు కల్పిస్తే మరింత మంది లాభపడతారు అని పేర్కొన్నారు.గడువు పెంపుతో వేలాది అర్హులకు అవకాశం లభిస్తున్నప్పటికీ, ఆన్లైన్ ప్రక్రియను మరింత సులభతరం చేసే దిశగా చర్యలు చేపట్టాలనే అభిప్రాయాన్ని దివ్యాంగ సంఘాలు వ్యక్తం చేస్తున్నాయి.

ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

విశాలాంధ్ర-సంతనూతలపాడు : కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన అందిస్తున్నపథకాలను సద్వినియోగపరుచుకోవాలని తహశీల్దార్ ఎస్ ఎల్ నారాయణ రెడ్డి కోరారు. మండలంలోని పేర్నామిట్ట ఎండ్లూరు గ్రామాల్లో మంగళవారం రైతు సేవా కార్యక్రమానికి హాజరై మాట్లాడుతూ రాబోవు ఐదేండ్లలో రైతులను రాజుగా మార్చేందుకు ప్రభుత్వం కార్యచరణ చేస్తున్నట్టు

కృషి చేస్తుందన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రకటించిన ఐదు విధి విధానాలైన నీటి భద్రత డిమాండ్ ఆధారిత పంటల సాగు అగ్రిటెక్ ఫుడ్ ప్రాసెసింగ్ సంబంధించి ప్రభుత్వం అందించే పెట్టుబడఅంశాలపై వివరించారు. చిరుధాన్యాల సాగును రైతులు సాగు చేయాలన్నారు. రసాయనిక ఎరువులు వాడకాన్ని తగ్గించి సేంద్రియ వ్యవసాయాన్ని రైతులు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారిని పావని గ్రామ వ్యవసాయ సహాయకులు పాల్గొన్నారు.

ఉచిత చర్మ వైద్య శిబిరం

విశాలాంధ్ర - పిట్టలవానిపాలెం : మండలంలోని చందోలు అతహరుల్ ఉలోమ్ విద్యాసంస్థల్లో మంగళవారం ఉచిత చర్మ వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో చర్మవ్యాధి నిపుణులు డా.ఎస్ఎం హక్ (ఎండీ-డెర్మటాలజీ) పాల్గొని విద్యార్థులకు ఉచితంగా చర్మ పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణలో భాగంగా చేపట్టిన ఈ శిబిరం వారికి ఎంతో ఉపయోగకరమైందని నిర్వాహకులు తెలిపారు. పిల్లల ఆరోగ్యం కోసం ఇలాంటి శిబిరాలలో తప్పనిసరిగా పాల్గొనాలని తల్లిదండ్రులకు నిర్వాహకులు సూచించారు. ఈ శిబిరంలో మొత్తం 52 మంది విద్యార్థులకు చర్మ వైద్య పరీక్షలు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో స్కూల్ చైర్మన్ ముస్తఫా, ప్రిన్సిపాల్ ముస్తాక్ బేగ్, ఫయాజె బేగ్ జుబేర్, ఫారుక్ మౌలానా, ఫయాజ్ బేగ్ భాజు పాల్గొన్నారు.

జెండర్ ఆధారిత వివక్షకు ముగింపు పలుకుదాం

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : జెండర్ వివక్షకు వ్యతిరేకంగా జాతీయస్థాయి జెండర్ ప్రచారంలో భాగంగా గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ వారి ఆధ్వర్యంలో శాసనసభ్యులు వేగేశన నరేంద్రవర్మ చేతుల మీదుగా జెండర్ అవగాహన పోస్టర్లను ఆవిష్కరించారు. మగ పిల్లలతో సమానంగా ఆడపిల్లలను చదివించాలని మగ పిల్లలను ఆడపిల్లలను ఇద్దరినీ సమాన దృష్టితో చూడాలన్నారు. ఆ తదుపరి మండల సమైక్య కార్యాలయం నందు మండల సమైక్య కోశాధికారి జ్యోతి అధ్యక్షతన సమావేశము ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశం నందు ఐసిడిఎస్ సూపర్వైజర్ శశి దేవి మాట్లాడుతూ ఆడపిల్ల పుట్టిన దగ్గర నుంచి మగ పిల్లవాడితో సమానంగా తాము సమానమే అనే విధంగా పిల్లలను పెంచాలన్నారు.చదువు ఆహార విషయాల్లో సమానంగా చూడాలని ఇంటి పనులు కూడా సమానంగా పంచుకునే విధంగా చిన్న వయసు నుంచే తెలియచేయాలని, ఆడపిల్లలు ఇంటిలో ఇంటి బయట ఎటువంటి పరిస్థితులలో అయినా ధైర్యంగా ఎదుర్కొనే విధంగా వారిని పెంచాలని, 18 సంవత్సరములు నిండిన తరువాతనే ఆడపిల్లలకు వివాహం చేయాలన్నారు. వెలుగు ఏపియం డి.సురేష్ మాట్లాడుతూ జెండర్ నయా చేతన 4.0లో భాగంగా జెండర్ ఆధారిత వివక్షకు వ్యతిరేకంగా 25 తేదీ నుంచి డిసెంబర్ 23 వతేది వరకు జెండర్ కార్యక్రమాలపై నాలుగు వారాలపాటు గ్రామాలలోని మహిళలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. అనంతరం జెండర్ ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో సీసీలు ఎ.రత్నరాజు, ఎన్ వి శివరాం ప్రసాద్, కే. ప్రకాష్, ఎమ్.సుమలత, ఎల్ సి సాంబశివారెడ్డి మండల సమాఖ్య ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

చీమకుర్తిలో అన్నదాత సుఖీభవ

విశాలాంధ్ర -చీమకుర్తి: రాష్ట్ర కూటమి పార్టీ ఆదేశాల మేరకు సంతనూతలపాడు నియోజకవర్గ శాసనసభ్యులు బి.ఎన్.విజయ్ కుమార్ సూచనలతో అన్నదాత సుఖీభవ కార్యక్రమాన్ని చీమకుర్తిలోని తూర్పు బజార్ ఎన్టీఆర్ విగ్రహం వద్ద ప్రారంభించారు. అన్నదాత సుఖీభవ కార్యక్రమంలో భాగంగా లబ్ది పొందిన రైతులు ఇళ్లకు ప్రభుత్వ సచివాలయం సిబ్బంది వెళ్లి కరపత్రాలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ మనం రాజేశ్వరి ప్రసాద్,టిడిపి టౌన్ పార్టీ అధ్యక్షులు ముప్పూరు చలమయ్య, సహకార సంఘం చైర్మన్ పూనాటి వెంకట్రావు, టిడిపి మండల సెక్రెటరీ అవనిగడ్డ శేషయ్య, కాట్రగడ్డ ఏడుకొండలు,యడ్లపల్లి సురేష్, మందాటి చిరంజీవి, ఉన్నం హనుమంతరావు,గొల్లపూడి సుమంత్, జయశంకర్,భాశం చౌదరి,జాగర్లమూడి సుబ్రహ్మణ్యం, మండల వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు.

నేడు రాజ్యాంగ దినోత్సవ సభను జయప్రదం చేయండి

ప్రకాశం జిల్లా అభివృద్ధి వేదిక అధ్యక్షులు చుండూరి రంగారావు పిలుపు

విశాలాంధ్ర-ఒంగోలు : ఈనెల 26వ తేదీన రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఒంగోలులోని ఆచార్య రంగా భవన్లో మధ్యాహ్నం రెండు గంటల 30 నిమిషాలకు నిర్వహించే రాజ్యాంగ దినోత్సవ సభను జయప్రదం చేయాలని రైతుబంధు పురస్కార గ్రహీత, ప్రకాశం జిల్లా అభివృద్ధి వేదిక అధ్యక్షులు చుండూరి రంగారావు పిలుపునిచ్చారు. స్థానిక కలెక్టర్ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో చుండూరి రంగారావు మాట్లాడుతూ రాజ్యాంగం గురించి ప్రతి పౌరుడు అవగాహన కలిగి ఉండాలని ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు పేర్కొన్నారు. రాజ్యాంగం గురించి తెలుసుకోవటం ద్వారా దేశ పౌరులుగా రాజ్యాంగం మనకు కల్పించిన హక్కుల గురించి, ఎలా నడుచుకోవాలో తెలుస్తుందన్నారు. సమిష్టిగా ఒక జాతి సర్వతో ముఖాభివృద్ధికి, గౌరవప్రద జీవనానికి ఇది ఎంతో ఉపకరిస్తుందన్నారు. స్థానిక ఆచార్య రంగా భవన్లో నిర్వహించే సభకు సీనియర్ న్యాయవాది, ప్రగతిశీల మేధావుల వేదిక నేత పంగులూరు గోవిందయ్య అధ్యక్షత వహిస్తుండగా ముఖ్యఅతిథిగా రాజకీయ, ఆర్థిక శాస్త్రవేత్త డాక్టర్ పరకాల ప్రభాకర్ హాజరుకానున్నారు. గౌరవ అతిథులుగా రిటైర్డ్ ప్రిన్సిపల్ జిల్లా జడ్జి సలదల బసవయ్య, రిటైర్డ్ జిల్లా జడ్జి వి నాగేశ్వరరావు, ప్రసిద్ధ నాటక ప్రయోక్త పాటిబండ్ల ఆనందరావు లతోపాటుగా సిపిఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ, సిపిఎం జిల్లా కార్యదర్శి షేక్ మాబు, అఖిలభారత రైతు కూలీ సంఘం ప్రధాన కార్యదర్శి చిట్టిపాటి

వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు షేక్ సైదా, ఓపిడియా రాష్ట్ర అధ్యక్షులు శ్రావణి సుధాకర్ రావు, ఆచార్య రంగా కిసాన్ సంస్థ ప్రధాన కార్యదర్శి చుంచు శేషయ్య, తెలుగు రైతు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోలవరపు వెంకటరామయ్య, అభ్యుదయ కవి పిన్నిక శ్రీనివాసరావులు రాజ్యాంగం మనకు కల్పించిన హక్కుల గురించి ప్రసంగిస్తారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ప్రతి ఒక్కరు హాజరై జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఓపిడిఆర్ రాష్ట్ర అధ్యక్షులు చావలి సుధాకర్ రావు, కేవిపిఎస్ జిల్లా నాయకులు ఎం జార్జ్, డి అంకయ్య, ఐఎఫ్టిపి నాయకులు దాసరి సుందరం, యెట్ స్టార్ జిల్లా కార్యదర్శి భీమవరపు సుబ్బారావు, రిటైర్డ్ డిప్యూటీ కలెక్టర్ పేరయ్య పాల్గొన్నారు.

సూపర్ సిక్స్ పథకాల అమలులో కూటమి ప్రభుత్వం విఫలం

మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు

విశాలాంధ్ర-సి ఎస్ పురం : ఎన్నికల ముందు సూపర్ సిక్స్, పలురకాల హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన చంద్రబాబు నాయుడు,ఆయా హామీలు సంక్షేమ పథకాలు అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తున్నారని కదిరి బాబురావు అన్నారు. సోమవారం శీలంవారిపల్లిలోని కదిరి క్యాంపు కార్యాలయంలో కనిగిరి మాజీ ఎమ్మెల్యే విశాఖపట్నం పార్లమెంట్ వైసీపీ పరిశీలకులు కదిరి బాబురావు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఎన్నికల సమయంలో హామీలు అమలు చేస్తామని బాండ్లపై సంతకాలు చేసి మహిళలకు, నిరుద్యోగ యువతీ యువకులకు,రైతులకు, ప్రజలను మోసం చేశారని అన్నారు. అన్నదాత సుఖీభవ, విద్యార్థులకు ఫీజు రియాంబర్స్ మెంట్, తల్లికి వందనం, నిరుద్యోగ భృతి, 20లక్షల ఉద్యోగాలు పలు రకాల పథకాలు సరిగా ఇవ్వకుండా కూటమి ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తున్నదని అన్నారు. అదేవిదంగా వైద్య కళాశాల లు ప్రైవేటీకరణ వల్ల పేద విద్యార్థులకు వైద్య విద్య దూరం అవుతుందని అన్నారు. వైద్య విద్య చదవాలనుకునే పేద విద్యార్థులకు చంద్రబాబు ప్రభుత్వం తీరని అన్యాయం చేస్తూన్నదని ఆరోపించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ మూరం కాశిరెడ్డి, షేక్ అహమ్మద్, అన్నంగి కన్నయ్య, జామకాల మాధవరావు, గంజరపల్లి నరేష్, తదితరులు పాల్గొన్నారు.

చర్మ డప్పు కళాకారుల పింఛన్లు వెంటనే మంజూరు చేయాలి

విశాలాంధ్ర-పెద్దారవీడు : మాదిగ చర్మకారుల డప్పు కళాకారుల పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో మండలంలోని సుంకేసుల గ్రామంలో నిర్వహించిన సదస్సులో ఇండియా వైస్ ప్రెసిడెంట్, ఆంధ్రప్రదేశ్ అధ్యక్షులు నల్లూరి నాగయ్య పాల్గొని మాట్లాడుతూ డప్పు కళాకారులకు చర్మకారులకు పింఛన్లు మంజూరులో లేవని పాత పెన్షన్ ఉన్నాయని, నూతన పింఛన్ల కోసం ప్రభుత్వం ప్రణాళిక సిద్ధం చేసి చర్మకారులకు, డప్పు కళాకారులకు డిసెంబర్ నెలలో పింఛన్లు విడుదల చేయాలని, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ని కోరుతున్నామని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.వృత్తినే దైవంగా భావించి చర్మకారులకు డప్పు కళాకారులకు హార్దిక సహాయం రెండు లక్షల రూపాయలు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు.

బీచ్ రోడ్డు నిర్మాణానికి అనుమతించండి

కేంద్ర జలమార్గాల శాఖ మంత్రిని కోరిన ఎంపీ మాగుంట

విశాలాంధ్ర-ఒంగోలు : సాగర్ మాల ప్రాజెక్ట్ కింద రూ. 21.00 కోట్ల అంచనా వ్యయంతో "కొత్తపట్నం మండలంలోని గుండమాల నుండి మదనూరు (వయా) కె.పల్లిపాలెం మరియు ఈతముక్కల వరకు బీచ్ రోడ్డు నిర్మాణం" పనులకు అనుమతి ఇవ్వాలని ఒంగోలు ఎంపి మాగుంట శ్రీనివాసులరెడ్డి కేంద్ర ఓడరేవులు, షిప్పింగ్ మరియు జలమార్గాల శాఖా మంత్రివర్యులు సర్బానంద సోనోవాల్ను కోరారు. ఢిల్లీలో కేంద్ర మంత్రిని ఒంగోలు ఎంపి మాగుంట శ్రీనివాసులరెడ్డి మంగళవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బీచ్ రోడ్డు నిర్మాణానికి అనుమతించాలని కోరారు.

ఆ స్థలం తృప్తి క్యాంటీన్‌కు కేటాయించారు

విశాలాంధ్ర -చీమకుర్తి : చీమకుర్తి పురపాలక సంఘంలోని అతి విలువైన స్థలాన్ని చీమకుర్తి టిడిపి పార్టీ అధికార ప్రతినిధులు కబ్జాకు గురైందని వివిధ పత్రికలు, సోషల్ మీడియాలో వస్తున్న వాటికి మంగళవారం వివరణ ఇవ్వటం జరిగింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఏపీ మెప్మా తాడేపల్లి వారు రాష్ట్రమంతటా స్థానిక సంస్థల్లో మెప్మా ఎస్పి 2025 -26న భాగంగా తృప్తి క్యాంటీన్ ప్రారంభించారు. ఇందులో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా 750 తృప్తి క్యాంటీన్లు ప్రారంభించి 3000 మందికి మహిళా స్వయం సహాయక సంఘాలు సభ్యులను వ్యాపారవేత్తలుగా మార్చాలని నిర్ణయించారు. అందులో భాగంగా చీమకుర్తికి చెందిన భవాని మహిళా సమాఖ్య లీడర్ మారం సాయమ్మ, శ్రీ లక్ష్మీ మహిళా సమైక్య లీడర్ ఈర్ల తులసి 14 లక్షల రూపాయలతో నెహ్రూ నగర్ లోని మెయిన్ రోడ్డు కలిసే ప్రాంతంలో సర్వేనెంబర్ 19లో ఒంగోలు -కర్నూలు రహదారికి దగ్గరగా కంటైనర్‌లో తాత్కాలికంగా తృప్తి కాంటీన్ ఏర్పాటుకు ఏపీ మెప్మా తాడేపల్లి వారు అనుమతులు మంజూరు చేసి ఉన్నారు. చీమకుర్తి స్వయం సహాయక మహిళా సంఘాలకు వ్యాపారవేత్తలుగా మార్చుటకు మాత్రమే తృప్తి క్యాంటీన్ ఏర్పాటు చేయడం జరిగిందే తప్ప ఎటువంటి రాజకీయ పార్టీలకు ప్రమేయం లేదని చీమకుర్తి మున్సిపల్ కమిషనర్ వై.రామకృష్ణ తెలిపారు.

ప్రభుత్వ పథకాలను ప్రచారం చేయాలి

టీడీపీ శ్రేణులకు ఎమ్మెల్యే దామచర్ల పిలుపు

విశాలాంధ్ర-ఒంగోలు : కూటమి ప్రభుత్వ పథకాలను ప్రజలలో విస్తృతంగా ప్రచారం చేయాలని ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధనరావు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఒంగోలులోని టిడిపి కార్యాలయంలో ఒంగోలు నగర పరిధిలోని క్లస్టర్, డివిజన్ అధ్యక్షుల సమావేశం మంగళవారం నిర్వహించారు. దామచర్ల మాట్లాడుతూ ప్రజలలో మమేకమై ప్రభుత్వం పథకాలను ప్రజలలోకి విస్తృతంగా తీసుకుపోవాలని, ఏ డివిజన్‌లో ఎటువంటి సమస్య తలెత్తకుండా కార్యకర్తలు పనిచేయాలని కోరారు. ఈసమావేశంలో ఒంగోలు ఎఎంసీ చైర్మన్ రాచగర్ల వెంకట్రావు పాల్గొన్నారు.

కేజీబీవీలో హర్షిణి పుట్టిన రోజు వేడుకలు

విశాలాంధ్ర-యర్రగొండపాలెం : యర్రగొండపాలెం కేజీబీవీ పాఠశాలలో గతంలో ముగ్గురు అనాధ పిల్లలను ఎంఇఓ పి.ఆంజనేయులు దత్తత తీసుకున్న విషయం తెలిసిందే. మంగళవారం 9వ తరగతి హర్షిణి పుట్టిన రోజు సందర్భంగా కేజీబీవీ ప్రిన్సిపాల్ తిరుమల దేవి, సిబ్బందితో కలిసి కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థులకు హర్షినీతో స్వీట్స్ పంచి అందరిని ఆనందిపచేశారు. ఎంఇఓ ఆంజనేయులుతో పాటు ప్రిన్సిపాల్ తిరుమల దేవి కూడా నలుగురు అర్ఫన్స్‌కి బట్టలు పంచారు. ఇలాంటి వేడుకలు అన్ని పాఠశాలల్లో అనాధ పిల్లలకు చేయడం వలన వారికి తల్లిదండ్రులు లేని లోటు తెలియకుండా చేయవచ్చు అని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సక్కుబాయి, భారతి, సునంద, స్వాతి, హర్షినీ పాల్గొన్నారు.

గ్రామాల్లో రైతన్నకు మీకోసం

విశాలాంధ్ర-కొనకనమిట్ల : మండలంలోని 18 గ్రామ సచివాలయాలు పరిధిలోని అన్ని గ్రామాల్లో రెండవ రోజు మంగళవారం పశు వైద్యాధికారులు పంట్ల తోటల అధికారులు, గ్రామ సచివాలయ సిబ్బంది రైతన్నకు మీకోసం కార్యక్రమం నిర్వహించినట్లు మండల వ్యవసాయ అధికారి ప్రకాష్ రావు పేర్కొన్నారు. అధికారులు ప్రతి రైతు వద్దకు వెళ్లి ప్రభుత్వ పథకాలు గురించి వివరించడం జరుగుతుందని, రైతుకు కావలసిన అవసరతలను సేకరించి ఆ నివేదికలను ప్రభుత్వానికి పంపడం జరుగుతుందన్నారు. ఈనెల 29వ తేదీ వరకు జరుగుతుందని రైతులు అధికారులకు సహకరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అధికారులు పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయంతో నాణ్యమైన దిగుబడులు

విశాలాంధ్ర - యద్దనపూడి : ప్రకృతి వ్యవసాయం ద్వారా నాణ్యమైన దిగుబడులు సాధించవచ్చని వ్యవసాయ శాఖ అధికారి ఎస్‌విపి కుమారి అన్నారు. మండలంలోని అన్ని రైతు సేవా కేంద్రాల పరిధిలో "రైతన్నా మీకోసం" ఇంటింటి క్యాంపెయిన్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం పంచ సూత్రాల ద్వారా రైతుల అభివృద్ధి కోసం భవిష్యత్తులో సాంకేతికతను వ్యవసాయానికి అనుసంధానం చేయడం ద్వారా మేలైన దిగుబడులు, మార్కెటింగ్ ఇంటెలిజెన్స్ ననుసరించి పంటల సాగు చేపట్టడం, వున్న నీటిని తుంపర, బిందు సేద్యాల ద్వారా పొదుపుగా వాడుకుంటూ ఎక్కువ విస్తీర్ణాన్ని సాగులోకి తేవడం, వ్యవసాయంలో డ్రోన్ టెక్నాలజీ, మార్కెట్‌లో డిమాండ్ ఉన్న పంటల సాగు, రైతులకు ఇస్తున్న పెట్టుబడి సహాయం మొదలైన వాటి గురించి రైతులకు ఈ క్యాంపెయిన్ ద్వారా తెలపడం జరుగుతుందన్నారు. ఈ క్యాంపెయిన్ ఈనెల 24 నుండి 29 తేదీ వరకు జరుగుతుందని తెలిపారు. తదుపరి రైతులు దగ్గర నుండి సేకరించిన వివరాలతో 2026- 27 సంవత్సరానికి రైతు సేవా కేంద్రాల వారీగా ప్రణాళిక రూపొందిస్తారని తెలిపారు. గన్నవరంలో జరుగుతున్న కార్యక్రమంలో నల్లపనేని రంగయ్య చౌదరి, గన్నవరం ఎంపీటీసీ సభ్యులు, పోలూరులోని కార్యక్రమంలో రావిపాటి సీతయ్య పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

పాఠశాలల్లో సామాజిక తనిఖీ నిర్వహణపై శిక్షణ

విశాలాంధ్ర - పర్చూరు : పాఠశాలల్లో సామాజిక తనిఖీకి శిక్షణ దోహదపడుతుం దని బాపట్ల సమగ్ర శిక్ష అభియాన్ సీఎంఓ శ్రీనివాసరెడ్డి తెలిపారు. చీరాల డివిజన్‌లోని 13 మండలాలకు సంబంధించిన స్కూల్ కాంప్లెక్స్ సిఆర్పి లకు స్థానిక మండల విద్యాశాఖ కార్యాలయంలో మంగళవారం శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ పాఠశాలలోని వసతులను, సౌకర్యాలను, విద్యార్థుల సామర్థ్యాలను లీఫ్ యాప్ ద్వారా నమోదు చేయాలని తెలిపారు. సమగ్ర శిక్ష ఏ ఎల్ ఎస్ సత్యసాగర్ మాట్లాడుతూ గతంలో సమగ్ర శిక్ష ద్వారా నిర్వహించిన బిర్సా ముండా జయంతి వేడుకల నిర్వహణ, బడిబయట పిల్లల సర్వే, పాఠశాలలలో నిర్వహించే అనేక కార్యక్రమాలలో సిఆర్పిలు ప్రధాన పాత్ర పోషించి జిల్లాను గౌరవ ప్రథమైన స్థానంలో ఉంచారని, అదేవిధంగా సామాజిక తనిఖీ శిక్షణ ద్వారా నేర్చుకున్న అంశాలను పాఠశాల స్థాయి తనిఖీ సమయంలో పాటించి జిల్లాను ఉన్నత స్థానంలో ఉండేలా కృషి చేయాలని తెలిపారు. శిక్షణ కార్యక్రమంలో పర్చూరు మండలం నుండి ఎ.ఉమా వెంకట మహేశ్వరరావు, మార్టూరు మండలం నుండి గద్దె రమేష్ మాస్టర్ ట్రైనర్స్‌గా వ్యవహరించగా, ఎంఈఓలు ఏ.శివ కోటేశ్వరరావు, పివి.రామయ్య, ఉర్దూ ఏఎంఓ ఖాసీం, చీరాల డివిజన్ లోని 13 మండలాల కాంప్లెక్స్ సిఆర్పిలు పాల్గొన్నారు.

క్రిస్మస్ పండుగ ఆహ్వాన ప్రార్థనలు

విశాలాంధ్ర - చెరుకుపల్లి : క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని మండలంలోని ప్రార్థన మందిరాలు సర్వాంగ సుందరంగా ముస్తాబయ్యాయి. తెల్లవారుజాము నుండి వాక్యోపదేశకులు సంఘస్తులకు వాక్య పరిచర్యలు చేశారు. ఎంతో ఆనందోత్సాహాల మధ్య క్రిస్మస్ నెల ప్రారంభమైంది. మండలంలోని అన్ని గ్రామాలలో చర్చిల వద్ద విద్యుత్ దీపాలతో అలంకరించిన రంగురంగుల స్టార్స్ ను ఉంచారు. డిసెంబర్ 25 వరకు జరిగే వేడుకలలో వివిధ రకాల ప్రార్థనలతో దేవుని స్తుతించేందుకు సమాయత్తమవుతున్నారు. మంగళవారం నుండి గ్రామాలలో పండుగ వాతావరణం కనిపించింది.

గ్రామాభివృద్ధికి శ్రీకారం

విశాలాంధ్ర - యద్దనపూడి : పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు, చొరవతో ఏళ్ల తరబడి పెండింగ్ లో ఉన్న మండలంలోని యద్దనపూడి గ్రామంలో బాచిన వారి బజార్ రోడ్డు సమస్య పరిష్కారానికి శ్రీకారం చుట్టారు. మండల టిడిపి నాయకులు కనపర్తి నాగేశ్వరరావు సమస్య ను ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు దృష్టికి తీసుకుపోగా స్పందించిన ఎమ్మెల్యే, అధికారులతో మాట్లాడి 18 లక్షల రూపాయల నిధులను కేటాయింపునకు సహకరించారని , వెంటనే పనులు ప్రారంభించామని, కనపర్తి తెలిపాడు. గ్రామంలోని పెంట్యాల వెంకటేశ్వర్లు ఇంటి వద్ద నుండి షేక్ వలి ఇంటి వద్ద వరకు, సైడ్ కాలవలు సిమెంట్ రోడ్డు నిర్మిస్తున్నట్లు తెలిపారు. గ్రామ అభివృద్ధికి సహకరిస్తున్న ఎమ్మెల్యే ఏలూరికి టిడిపి నాయకులు,కనపర్తి నాగేశ్వరరావు, సూరిశెట్టి శ్రీనివాసరావు, షేక్ బాజీ, కొండల రాయుడు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ టిడిపి నాయకులు పాల్గొన్నారు.

లింగ సమానత్వంపై అవగాహన

విశాలాంధ్ర - చీరాల : స్త్రీ-పురుష సమానత్వం, జెండర్ వివక్ష నిర్మూలన సందేశాన్ని గ్రామాల ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు చీరాల నియోజకవర్గంలో "నయి చేతన్ 4.0 - మార్పు కోసం ముందడుగు" కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా చీరాల శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య ,ఏ.ఎం.సి.చైర్మన్ కౌత్రపు జనార్ధన్ రావు జెండర్ వివక్షతకు వ్యతిరేకంగా చేపట్టనున్న నెలరోజుల ప్రచారం పోస్టర్‌ను ఆవిష్కరించారు.నవంబర్ 25 నుండి డిసెంబర్ 23 వరకు నియోజకవర్గంలోని అన్ని గ్రామాలలో మహిళలు, పురుషులకు జెండర్ సమానత్వంపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వారు తెలిపారు. సమాజ అభివృద్ధి కోసం స్త్రీ-పురుష సమాన హక్కులు, అవకాశాలు అత్యవసరమని, వివక్షను నిర్మూలించేందుకు ప్రతి పౌరుడు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. జి.స్నేహ (చీరాల బార్ అసోసియేషన్),చీరాల మండలం ఏ.పీ.ఎం. కడెం మధుసూదన్‌రావు, వేటపాలెం మండలం ఏ.పి.ఎం.కే.అంజిబాబు తదితరులు హాజరయ్యారు.

క్రిస్మస్ ఆరాధన కార్యక్రమాలు ప్రారంభం

విశాలాంధ్ర - యద్దనపూడి : మండలంలోని యద్దనపడి క్రీస్తు లూథరన్ దేవాలయంలో అడ్వెంట్ కాలము పవిత్ర మాసము క్రిస్మస్ కు నెల రోజుల ముందుగా ఉదయకాల ఆరాధనల కాలము ఘనముగా ప్రారంభించారు. ఉదయకాలమున క్రీస్తు రాకను ఆకాంక్షిస్తూ క్రైస్తవ సహోదరులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. క్రిస్మస్ వరకు ఉదయకాల ప్రార్థనలు ఉంటాయని సంఘ కాపరి రెవరెండ్ రిచర్డ్స్ పచ్చ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ క్రీస్తును ఆరాధిస్తూ దేవుని కృప పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

ప్రకాశం జిల్లాలో అద్దంకి విలీనం హర్షణీయం

విశాలాంధ్ర - అద్దంకి : అద్దంకిని తిరిగి ప్రకాశం జిల్లాలో విలీనం చేయడానికి మంత్రివర్గ ఉప సంఘం ప్రతిపాదనలు చేయడం హర్షనీయమని అద్దంకి పట్టణ అభివృద్ధి వేదిక అధ్యక్షులు మనం త్రిమూర్తులు అన్నారు. ఎంతో చరిత్ర కలిగిన అద్దంకిని 2022లో అప్పటి వైసిపి ప్రభుత్వం ప్రకాశం జిల్లా నుంచి విడగొట్టి బాపట్ల జిల్లాలో కలిపిందన్నారు. కనీసం నియోజకవర్గ ప్రజల అభ్యంతరాలు కూడా స్వీకరించలేదన్నారు. అద్దంకిని ప్రకాశం జిల్లాలో కలపటానికి గతంలో పార్టీలకతీతంగా ప్రజా సంఘాలు 57 రోజులు పోరాటం చేసినట్టు త్రిమూర్తులు చెప్పారు. ప్రజా సంఘాల పోరాటం విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ కృషితో అద్దంకిని రెవెన్యూ డివిజన్ గా ఏర్పాటు చేయడం ప్రకాశం జిల్లాలో విలీనం చేయడం శుభ పరిణామం అన్నారు.

ఆర్టీసీ కార్మికులపై అక్రమ సస్పెన్షన్లు ఎత్తివేయాలి

విశాలాంధ్ర - అద్దంకి : ఏలూరు ఆర్టీసీ డిపోలో ఆర్టీసీ కార్మికులపై అక్రమ సస్పెన్షన్ ఎత్తివేయాలని ఎస్‌డబ్ల్యూఎఫ్ నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం అద్దంకి ఆర్టీసీ డిపో ఆవరణలో కార్మికులు ధర్నా నిర్వహించారు. యూనియన్ కార్యదర్శి తిరుపతి రెడ్డి మాట్లాడుతూ ఏలూరు ఆర్టీసీ డిపోలో అవుట్ లెట్ పెట్రోల్ బంకులో డీజిల్ దొంగిలించిన నిందితులపై విచారణ జరిపి దోషులను కఠినంగా శిక్షించాలన్నారు.

పేరెంట్స్ సమావేశాన్ని విజయవంతం చేయాలి

విశాలాంధ్ర-కంభం : డిసెంబర్ 5న జరుగనున్న, మెగా పేరెంట్,టీచర్ సమావేశాన్ని విజయవంతం చేయాలని ఎంఈఓ అబ్దుల్ సత్తార్ అన్నారు. మండలంలోని హజరత్ గూడెం జడ్పీ ఉన్నత పాఠశాలలో మెగా పిటిఎం సన్నాహక సమావేశాన్ని మంగళవారం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ మెగా పేరెంట్ టీచర్స్ సమావేశానికి తల్లిదండ్రులు అందరూ తప్పనిసరిగా హాజరుకావాలని కోరారు. కార్యక్రమాన్ని పండుగ వాతావరణంలో నిర్వహించి విద్యార్థుల సమగ్ర ప్రగతికి సోపనాలు వేయాలని అన్నారు. ప్రధానోపాధ్యాయుడు సయ్యద్.షబ్బీర్, పేరెంట్స్ కమిటీ చైర్మన్ డి.నాగేంద్ర ప్రసాద్, వైస్ చైర్మన్ హీనా బేగం,పేరెంట్స్ కమిటీ సభ్యులు,ఉపాధ్యాయులు పాల్గొన్నారు..

రాజోలులో రైతన్న మీకోసం

విశాలాంధ్ర - చెరుకుపల్లి : వ్యవసాయ శాఖ సిబ్బంది ప్రతి రైతు వద్దకు వెళ్లి ముఖ్యమంత్రి సందేశాన్ని తెలియజేసి వారికి వ్యవసాయంలో నూతన పద్ధతులను తెలియచెప్పాలని జిల్లా వ్యవసాయ అధికారి కె.అన్నపూర్ణ అన్నారు. మంగళవారం మండలంలోని రాజోలు గ్రామంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన రైతన్న నీకోసం, పొలం పిలుస్తోంది కార్యక్రమాలు నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సాగులో మార్పు కొరకు ప్రభుత్వ పంచ సూత్రాలు అయిన నీటి భద్రత, డిమాండ్ ఉన్న పంటల సాగు, వ్యవసాయంలో సాంకేతికతను వాడుట, పండించిన పంటలను ప్రాసెసింగ్ చేయుట, ప్రభుత్వం ద్వారా లభించే సేవల గురించి వివరించారు. డాట్ కోఆర్డినేటర్ అచ్యుత రాజు మాట్లాడుతూ రబీలో సాగు చేసుకోవలసిన అపరాల రకాల గురించి తెలియజేసి వారికి కొన్ని రకాల మినీ కిట్లను ఇచ్చారు. రేపల్లె వ్యవసాయ సహాయ సంచాలకులు ఏ లక్ష్మి మాట్లాడుతూ ప్రభుత్వం ద్వారా ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఉన్నాయని, పంట కోత అనంతరం రైతులు ప్రభుత్వ ప్రమాణాల ప్రకారం తేమశాతం, ధాన్యంలో మట్టి, రాళ్లు తదితర అంశాలను పరిగణలోకి తీసుకొని ధర నిర్ణయిస్తారని రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలలో అమ్ముకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి మహమ్మద్ ఫరూక్, వ్యవసాయ విస్తరణ అధికారి కే ప్రియాంక, గ్రామ వ్యవసాయ సహాయకులు లక్ష్మీ దుర్గ అభ్యు దయ రైతులు పాల్గొన్నారు.

చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నదానం

విశాలాంధ్ర - చీరాల : అన్ని దానాల్లో కెల్లా అన్నదానం కంటే గొప్పది మరొకటి లేదని అమెరికా ఎన్నారై బట్ట తులసి శ్రీనివాసరావు పేర్కొన్నారు. బట్ట మోహన్రావు-పుష్పవల్లి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో దేవాంగపురి పంచాయతీ పరిధిలోని గంగా భ్రమరాంబ సమేత నాగలింగేశ్వర స్వామి ఆలయంలో మంగళవారం నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.70 మంది భక్తులకు అన్నదానం నిర్వహించడమే కాకుండా, బట్ట సుగుణ ఆర్థిక సహాయంతో అవసరమైన సబ్బులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పాల్గొన్న తులసి శ్రీనివాసరావును ట్రస్ట్ సభ్యులు ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ బట్ట మోహన్‌రావు, సభ్యులు గుజ్జి పరంజ్యోతి, రోహిణి కుమార్ పేదలు పాల్గొన్నారు.

జెండర్ సమానత్వ క్యాంపెయిన్ ప్రారంభం

విశాలాంధ్ర - వేటపాలెం : జెండర్ సమానత్వంపై రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన ప్రత్యేక అవగాహన కార్యక్రమంలో భాగంగా వేటపాలెం మండలంలో మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో నవంబర్ 25 నుంచి డిసెంబర్ 23 వరకు నెలరోజుల పాటు 'జెండర్ క్యాంపెయిన్' నిర్వహించనున్నారు. స్త్రీ-పురుషుల మధ్య సమానత్వంపై గ్రామస్థాయిలో విస్తృత అవగాహన కల్పించాలని ప్రభుత్వ సూచనలు అందిన నేపథ్యంలో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. తహసీల్దార్ గీతారాణి పాల్గొని మాట్లాడుతూ సమాజ అభివృద్ధికి లింగ సమానత్వం అత్యవసరమని తెలిపారు. సబ్-ఇన్స్పెక్టర్ జనార్దన్ రావు, ఎంపీడీవో కార్యాలయం ఏ.వో. శ్రీదేవి, ఐ.సి.డి.ఎస్. సూపర్వైజర్ పుష్ప, డి.ఆర్.డి.ఏ.-వెలుగు విభాగం ఏ.పి.ఎం. అంజిబాబు,సి.సి.చిన్నారావు పాల్గొన్నారు.

ఉచిత కంటి వైద్య శిబిరం

విశాలాంధ్ర-త్రిపురాంతకం : ఈ నెల 27న కామ్రేడ్ మేఖా శశిరేఖమ్మ వర్ధంతిని పురస్కరించుకొని ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దేవండ్ల శ్రీనివాస్, నియోజకవర్గ కార్యదర్శి బాణాల రామయ్య తెలిపారు. త్రిపురాంతకం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో మండల కార్యదర్శి దాసరి మల్లికార్జున అధ్యక్షతన సమావేశం జరిగింది. మహిళా సమైక్య నాయకురాలు కామ్రేడ్ మేక శశిరేఖమ్మ 17వ వర్ధంతి సందర్భంగా త్రిపురాంతకం సీపీఐ కార్యాలయం వద్ద ఉచిత కంటి వైద్య శిబిరం ఏర్పాటు చేస్తున్నట్టు వారు తెలిపారు. మేక శశిరేఖమ్మ 2008 నవంబర్ 27న స్వర్గస్తులైనారని కమ్యూనిస్టు పార్టీ మహిళా సమైక్యలో చురుకైన పాత్ర నిర్వహించారని ఏరియా పార్టీ సమితి సభ్యురాలిగా బాధ్యతలు నిర్వర్తించారని అన్నారు. చల్లపల్లి జమీందారు వ్యతిరేక పోరాటంలోని మిగులు భూముల ఉద్యమంలోనూ ఈమె ప్రధాన పాత్ర వహించారన్నారు. ఈమె భర్త కామ్రేడ్ మేక సుబ్బారావు 1948లో పోలీస్ తుపాకి గుళ్లకు బలైనారని అయినప్పటికీ మొక్కవైని ధైర్యంతో తుది శ్వాస వరకు కమ్యూనిస్టు ఉద్యమానికి అంకితమై శశిరేఖ పని చేశారని వారు తెలిపారు. ఇటువంటి నాయకురాలను జ్ఞప్తి చేసుకోవడానికి 27 నవంబర్ తేదీన త్రిపురాంతకం సిపిఐ కార్యాలయం వద్ద శంకర్ కంటి ఆసుపత్రి వారి సహకారంతో అంధత్వ నివారణ సంస్థ సౌజన్యంతో ఈ ప్రాంతంలో ఉన్న ప్రజలకు శుక్లాలు ఉండి ఆపరేషన్ చేయించుకోవలసిన వారందరూ 27వ తేదీ ఉదయం ఎనిమిది గంటలకు సిపిఐ కార్యాలయం వద్దకు చేరుకొని పరీక్షలు చేయించుకొని వెళ్లాలని, అనంతరము శంకర కంటి ఆసుపత్రి వారు అర్హులైన వారిని బస్సులలోనే ఉచితంగా తీసుకొని వెళ్లి కంటి ఆపరేషన్లు చేస్తారని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ త్రిపురాంతకం మండల కార్యదర్శి దాసరి మల్లికార్జున, దోర్నాల మండల కార్యదర్శి విశ్వరూపచారి తదితరులు పాల్గొన్నారు.

బిఎల్‌వోలు ఓటర్ల వివరాలు గుర్తించాలి

విశాలాంధ్ర-ముండ్లమూరు : బి ఎల్ వోలు గ్రామాల్లో ప్రతి ఇంటింటికి తిరిగి ఓటర్ల వివరాలు గుర్తించాలని దర్శి నియోజకవర్గ ఎలక్షన్ అధికారి ఎస్. జాన్సన్ అన్నారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో మంగళవారం బిఎల్ఓలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు బి ఎల్ వోలు మ్యాచింగ్ ఓట్ల జాబితా తయారు చేయాలన్నారు. 2002 ఓట్ల జాబితాలో, 2025 ఓట్ల జాబితాలో ఎంతమంది ఉన్నారో లేరో గుర్తించాలని, చదువు కోసం వెళ్ళిన విద్యార్థుల వివరాలు, పనుల కోసం వెళ్లిన వారు, ఉద్యోగరీత్యా పట్టణాలకు వెళ్లినవారు, మరణించిన వారి వివరాలు, వివాహాలు అయి వెళ్ళిపోయిన వారు వివరాలు గుర్తించి నివేదికను తహసీల్దార్ కార్యాలయంలో అందజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఎల్ లక్ష్మీనారాయణ, డిప్యూటీ తహసీల్దార్ ఆర్ శ్రీకాంత్, ఎం ఆర్ ఐ పీఎస్ ఆర్ మూర్తి, జూనియర్ అసిస్టెంట్ వాటుపల్లి కృష్ణ ప్రసాద్, బిఎల్వోలు పాల్గొన్నారు.

పొదిలిలో ఘనంగా సంసిద్ధ క్రిస్మస్ వేడుకలు

విశాలాంధ్ర-పొదిలి : పొదిలి పట్టణంలోని సెంటినరీ తెలుగు బాప్టిస్ట్ చర్చ్ లో స్త్రీల సమాజం వారి ఆధ్వర్యంలో క్రీస్తు సంసిద్ధ క్రిస్మస్ వేడుకలు సోమవారం రాత్రి ఆనందోత్సాహా లతో జరుపుకున్నారు. ఈ సందర్భంగా మహిళలు ఏక రూపు దుస్తులు ధరించి క్రీస్తు జననాన్ని తెలిపే క్రిస్మస్ పాటలను ఆలపించి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. సంఘ కాపరి రెవరెండ్ టీజాన్ విక్టర్ మాట్లాడుతూ సంఘ స్త్రీల సమాజం వారి ప్రార్థనల వలన సంఘం అభివృద్ధి చెందుతుందని, సంఘం కుటుంబం క్షేమంగా ఉండాలంటే స్త్రీల లు ఆసక్తితో ప్రార్థించాల న్నారు. ఈ సందర్భంగా కొవ్వొత్తులు వెలిగించి క్రిస్మస్‌కు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి సంతోషాన్ని పంచుకున్నారు. అనంతరం క్రిస్మస్ స్టార్‌ను చర్చి యూత్ సంఘస్తులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో పాస్టర్ రెవరెండ్ డాక్టర్ సురేష్ కుమార్,, స్త్రీల సమాజపు ప్రెసిడెంట్ సిహెచ్ సువర్ణ బాయ్, వైస్ ప్రెసిడెంట్ ఎం ఎల్ ఎస్ ప్రమీల రాణి, సెక్రెటరీ జి నవమణి ట్రెజరర్ బి. విజయ్ కుమారి, సంఘ అధ్యక్షుడు సెక్రటరీ ట్రెజరర్ స్టాండింగ్ కమిటీ సభ్యులు స్త్రీలు చర్చి యూత్ సంఘస్తులు పాల్గొన్నారు.

పేదలందరిని సర్వేలో చేర్చాలి

విశాలాంధ్ర - గిద్దలూరు : పేదలందరినీ సర్వేలో చేర్చి గృహ నిర్మాణాలు పూర్తిస్థాయిలో జరిగేలా చర్యలు చేపట్టాలని గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆయన అధికారులతో టెలిఫోన్ లో కాన్ఫరెన్స్ మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నవంబర్ 30 లోపు ప్రధానమంత్రి గృహ నిర్మాణ సర్వేలో ప్రతి ఒక్కరికి గృహం లభించేలా పేదలను సర్వే లో చేర్చాలని సూచించారు.

ఇప్పటికే ఎక్కువమంది గృహం కావాలని కోరుతున్నందున ఎవరికి లేదని చెప్పడానికి వీలు లేకుండా అర్హులైన వారందరినీ సర్వేల చేర్చి గృహ నిర్మాణాలు చరిగేలా తహసీల్దారులు పూర్తిస్థాయిలో గృహ నిర్మాణ శాఖ అధికారులు చర్యలు చేపట్టాలని ఆయన కోరారు. హౌసింగ్ ఇఇ షేక్ ఖదీర్ భాష తదితరులు పాల్గొన్నారు.

మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ విరమించుకోవాలి

విశాలాంధ్ర-కొనకనమిట్ల : కూటమి ప్రభుత్వం మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను విరమించుకొని రాష్ట్ర ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలని గిద్దలూరు మాజీ ఎమ్మెల్యే మార్కాపురం వైసిపి ఇన్చార్జి అన్నా వెంకట రాంబాబు అన్నారు. మంగళవారం రాత్రి మండలంలోని నాగంపల్లి, సలనూతల గ్రామాలలో జరిగిన వైసిపి కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఈ కోటి సంతకాల సేకరణ ప్రజా ఉద్యమం కూటమి ప్రభుత్వానికి కనువిప్పు కావాలన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు పరచడంలో విఫలమయ్యారని అన్నారు. మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను మానుకొని నిర్మాణం పనులు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మురళీకృష్ణ జడ్పిటిసి సభ్యుడు అక్కి దాసరి ఏడుకొండలు, మండల వైసీపీ కన్వీనర్ మోరా శంకర్ రెడ్డి మండల పరిషత్ ఉపాధ్యక్షుడు మెట్టు వెంకట్ రెడ్డి, ఎంపీటీసీ సభ్యుడు కొండ్రు వెంకటేశ్వర్లు, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు మంచికల చిన్న కోటేశ్వరరావు, వైసిపి విద్యార్థి విభాగం నాయకులు తంగిరాల బ్రహ్మారెడ్డి ,సర్పంచ్ అంజయ్య యూత్ విభాగ అధ్యక్షులు గాడికోనేటి రెడ్డి, వైసీపీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

రైతన్న... మీకోసంలో 1970 కుటుంబాల సర్వే

విశాలాంధ్ర-ముండ్లమూరు : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన రైతన్న మీకోసం కార్యక్రమంలో భాగంగా మంగళవారం సచివాలయ సిబ్బంది ఇంటింటికి తిరిగి సర్వే నిర్వహించారు. మండలంలోని 21 గ్రామపంచాయతీలో 14 సచివాలయాల పరిధిలో సిబ్బంది రైతన్న మీకోసం కార్యక్రమం సర్వే చేశారు. ప్రతి ఇంటింటికి వెళ్లి రైతులతో స్వయంగా మాట్లాడి వివరాలు సేకరిస్తున్నారు. రైతులు తీసుకున్న పంట రుణాలు, అన్నదాత సుఖీభవ, సబ్సిడీ సొమ్ము సక్రమంగా వినియోగిస్తున్నారా.. ఇంకా సాగు అభివృద్ధికి ఏమైనా కావాలా.. ఆర్థికంగా నిలబడేందుకు తీసుకోవలసిన విధివిధానాల గురించి అడిగి తెలుసుకున్నారు. సచివాలయానికి ఒక బృందం చొప్పున ముగ్గురు సభ్యులు సర్వే చేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ అధికారి ఎ. తిరుమలరావు మాట్లాడుతూ ఇప్పటివరకు మండలంలో 1970 మంది రైతు కుటుంబాల వివరాలు సేకరించారు. ఈ కార్యక్రమంలో వీఆర్వో కే రాఘవరెడ్డి, ఏఈఓ వేమూరి శ్రీ కీర్తి రావు, వీఏఏ లు బి అనిల్ కుమార్, టీ బాల వెంకటయ్య, వి విజయనిర్మల, వై రాధామని, కే వీరాంజనేయులు, సిహెచ్ శ్రీదేవి, పి భారతి భాయి, కే సువర్చల, కే క్రాంతి కుమార్, జె ఆంజనేయులు, టీ వీరాంజమ్మ, షేక్ అఫ్రీన్, ఎం తిప్పేస్వామి, ఎస్కే మాసూమ్ బాజీ, రైతులు పాల్గొన్నారు.

ప్రజాస్వామ్య విలువలకు ఎన్నికలు గట్టి పునాది

విశాలాంధ్ర-పీసీపల్లి : పీసీపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం మాక్ పోలింగ్ నిర్వహించారు. ఎన్నికల నిర్వహణ పోలింగ్, ఈవీఎంపై ఓటింగ్ విధానం, ఎన్నికల నియమావళి భారతదేశంలో ఎన్నికల చరిత్ర ఓటింగ్ తరలి ఓటు ద్వారా సమాజంలో పాలన కౌంటింగ్‌పై విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కల్పించారు. రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుబ్బరామయ్య పర్యవేక్షణలో ఉపాధ్యాయులు మధుబాబు ఈశ్వరమ్మ ఆధ్వర్యంలో మాక్‌పోలింగ్ నిర్వహించారు. మొత్తం ప్రక్రియను నిజమైన ఎన్నికల లాగే నిర్వహించారు. విద్యార్థినీ విద్యార్థుల చేతనామినేషన్లు వేయించి పోటీలో నిలిచిన విద్యార్థులకు గుర్తులు కేటాయించి పోలింగ్ నిర్వహించారు. అనంతరం ఓట్ల లెక్కింపు నిర్వహించి గెలిచిన అభ్యర్థులు పాటించాల్సిన విధివిధానాలు ప్రత్యక్షంగా వివరించారు రాష్ట్రపతి ప్రధానమంత్రి ముఖ్యమంత్రులను ఎన్నుకునే విధివిధానాల గురించి క్లుప్తంగా విద్యార్థిని విద్యార్థులకు వివరించారు. పాఠశాల విద్యార్థులంతా ఓటు వేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

దుర్గ అమ్మవారికి ప్రసాద గంగాళం బహుకరణ

విశాలాంధ్ర -చీమకుర్తి : విజయవాడ శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి దేవస్థానంకు ఏఎంసి చైర్మన్ మారం వెంకారెడ్డి అమ్మవారి ప్రసాదానికి ఏడున్నర కేజీల వెండి గంగాళాన్ని బహుకరించారు. శ్రీ దుర్గా మల్లేశ్వరి స్వామి వారి దేవస్థానం విజయవాడకి ఏఎంసీ చైర్మన్ డాక్టర్ మారం వెంకారెడ్డి ధర్మపత్ని పిచ్చమ్మ వారి కుటుంబ సభ్యులు కలిసి శ్రీ కనకదుర్గ అమ్మవారి ఏడున్నర కేజీల వెండితో తయారు చేసినటువంటి ప్రసారం గంగాళం, నిత్య ప్రసాద నివేదన పాత్రలను విశేష భక్తిశ్రద్ధలతో సమర్పించి కనకదుర్గ అమ్మవారి ఆశీస్సులను పొందారు.

అక్రమ నిర్మాణాలు కూల్చండి

సొసైటీ వద్ద గ్రామస్థుల ఆందోళన

విశాలాంధ్ర-నాగులుప్పలపాడు : మండలంలోని ఉప్పుగుండూరు గ్రామంలో ఒంగోలు-చీరాల దారిలోని వాణిజ్య సముదాయాల ముందు ఉన్న ఆక్రమణలు తొలగించాలని గ్రామస్థులు ఆందోళన వ్యక్తం చేశారు. సొసైటీ భవనం ఎదురు పెద్ద వేయడం, మరో వాణిజ్య సముదాయం ముందు మరో వ్యక్తి తాటాకు పందిరి ఏర్పాటు చేయడంపై గ్రామస్థులు సొసైటీ భవనం వద్ద ఆందోళన వ్యక్తం చేశారు. సొసైటీ చైర్మన్ కాట్రగడ్డ చంద్రబాబు స్పందిస్తూ ప్రజాప్రయోజనార్థం సొసైటీ ఆధ్వర్యంలో పురుగుమందుల దుకాణం నిర్మిస్తున్నామన్నారు. ఆక్రమణలు ఏమైనా ఉంటే రహదారి వెంబడి అన్ని తొలగించాలని దానికి తాను సహకరిస్తానన్నారు. దీనిపై గ్రామస్థులు పంచాయతీ దృష్టికి తీసుకెళ్లి సమస్యను పరిష్కరించు కొందామని తీర్మానించుకున్నారు. అక్కడి నుంచి గ్రామస్తులు వెళ్ళిపోయారు.

రైతులకు అండగా తెలుగుదేశం

విశాలాంధ్ర- వెలిగండ్ల: రైతులకు అండగా తెలుగుదేశం ప్రభుత్వం, రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఉన్నారని టిడిపి మండల అధ్యక్షుడు కేలం ఇంద్రభూపాల్ రెడ్డి అన్నారు. మంగళ వారం మండలం లోని మరపగుంట్ల పంచాయితీలో రైతన్న మీకోసం ధ్రువపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆ రాష్ట్రంలో సుభిక్షమైన పాలన అందించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రైతన్న ఉంటేనే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని ఉద్దేశంతో రైతన్న మీకోసం కార్యక్రమాన్ని ప్రారంభించి వారి యొక్క ఖాతాలో డబ్బులు జమ చేయడం జరుగుతుందని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఒంగోలు శ్రీను మాజీ ఏఎంసి డైరెక్టర్ రావూరి వెంకటరెడ్డి టిడిపి యూత్ నాయకులు కేలం చంద్ర శేఖర్ రెడ్డి వ్యవసాయ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కంబాలదిన్నె మాజీ సర్పంచ్ ఏలూరి మృతి

విశాలాంధ్ర-పామూరు : మండలంలోని కంబాలదిన్నె మాజీ సర్పంచ్, టిడిపి సీనియర్ నాయకులు ఏలూరి నరసింహారావు మంగళవారం మృతి చెందారు. అజాతశత్రువుగా పేరుగాంచిన ఏలూరి నరసింహారావు మృతి టిడిపి కి తీరని లోటు అని పలువురు నేతలు సంతాపం వ్యక్తం చేశారు. బుధవారం ఉదయం అంత్యక్రియలు నిర్వహిస్తామని కుటుంబ సభ్యులు తెలియజేశారు.

సుబ్బారెడ్డికి మాజీ ఎమ్మెల్యే రాంబాబు నివాళి

విశాలాంధ్ర-కొనకనమిట్ల : మండలంలోని సలనూతల గాజులపల్లి గ్రామంలో వైసీపీ నాయకుడు సానికొమ్ము సుబ్బారెడ్డి ఇటీవల మృతి చెందారు. సోమ వారం సుబ్బారెడ్డి దశదిన కర్మ కార్యక్ర మంలో గిద్దలూరు మాజీ ఎమ్మెల్యే మార్కాపురం వైసిపి ఇన్చార్జి అన్నా వెంకట రాంబాబు పాల్గొని సుబ్బారెడ్డి చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. ఆయన పవిత్రఆత్మకు శాంతి చేకూరాలని కోరారు. రాంబాబుతోపాటు జెడ్పీటీసీ సభ్యుడు అకిదాసరి ఏడుకొండలు, వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

'రైతన్న మీకోసం' కరపత్రాలు పంపిణీ

విశాలాంధ్ర - సంతమాగులూరు : ఏల్చూరులోని రైతు సేవా కేంద్రం ఆధ్వర్యంలో ప్రభుత్వం తలపెట్టిన రైతన్నా మీకోసం కరపత్రాలు పంపిణీని మంగళవారం చేపట్టారు. సిబ్బంది రామాంజనేయులు, ప్రగతి గ్రామంలో తిరుగుతూ వ్యవసాయ రంగం అభివృద్ధికి సీఎం చంద్రబాబు సూచించిన ఐదు విధానాలను రైతులు, ప్రజలకు వివరిస్తూ..కరపత్రాలు అందజేశారు. మారుతున్న ఆహార అలవాట్లకు అనుగుణంగా అన్నదాతలు సాగు పద్ధతులు మార్చుకుని, పంట మార్పిడి పాటించాలని చెప్పారు. రాగులు, జొన్నలు, సజ్జలు, కొర్రలు వంటి పంటలకు డిమాండ్ ఉందని, ప్రకృతిలో వచ్చే వాతావరణ పరిస్థితులను తట్టుకొని మేలైన దిగుబడులు వస్తున్నాయని తెలిపారు. ప్రకృతి వైపరీత్యాలు వలన పంటలు కోల్పోయిన వారికి పీఎం ఫసల్ బీమా అందుబాటులో ఉందన్నారు. దీంతో పాటు నీటి భద్రత, అగ్రిటెక్, ఫుడ్ ప్రాసెసింగ్ వంటి వాటికి ప్రభుత్వం ప్రోత్సాహం ఇస్తుందని వివరించారు. ఈ అవకాశం అన్నదాతలు సద్వినియోగం చేసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు.

మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ వైసీపీ రచ్చబండ

విశాలాంధ్ర - చీరాల : కూటమి ప్రభుత్వం ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరించే ప్రయత్నాలను ఖండిస్తూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ చేపట్టిన కోటి సంతకాల కార్యక్రమం భాగంగా చీరాల మండలం తోటావారిపాలెం పంచాయతీ పరిధిలోని వివర్స్ కాలనీ మహాలక్ష్మి అమ్మవారి చెట్టు వద్ద మంగళవారం సాయంత్రం రచ్చబండ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి చీరాల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కరణం వెంకటేష్ బాబు హాజరై మాట్లాడారు. ప్రభుత్వ మెడికల్ కాలేజీలు సామాన్య ప్రజల వైద్యం కోసం అత్యవసరమని, వాటిని ప్రైవేటీకరించడం ప్రజలకు భారమవుతుందని ఆయన ఓటమి ప్రభుత్వంపై మండిపడ్డారు. వైద్యం, విద్య వంటి రంగాల్లో ప్రభుత్వ బాధ్యతను తగ్గించే విధానాలను ప్రజలు కచ్చితంగా ఎదుర్కోవాలని పిలుపునిచ్చారు. ప్రజా ఉద్యమాల ద్వారా ప్రభుత్వ తప్పుడు నిర్ణయాలను అడ్డుకునే బాధ్యత ప్రతి పౌరుడిదేనని హితవు పలికిన వెంకటేష్ బాబు, కోటి సంతకాల కార్యక్రమాన్ని నియోజకవర్గంలోని ప్రతి గ్రామానికి విస్తరించి ప్రజల్లో అవగాహన పెంచుతామని అన్నారు. ఈ రచ్చబండ కార్యక్రమానికి నియోజకవర్గంలోని వివిధ అనుబంధ విభాగాల అధ్యక్షులు, చీరాల మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు హాజరయ్యారు.

భూ వివాదంపై యానాదుల యూత్ ఫెడరేషన్ పోరాటం

విశాలాంధ్ర - చినగంజాం : చింగంజాం మండలం రాజు బంగారుపాలెం పంచాయతీకి చెందిన యాకసిరి కళ్యాణి అనే యానాది (గిరిజన) మహిళకు చెందిన 2 ఎకరాల వ్యవసాయ భూమి, 5 సెంట్ల స్థలాన్ని నంగు నాగిరెడ్డి అనధికారికంగా ఆక్రమించినట్లు ఆరోపణలు రావడంతో, విషయం యానాదుల యూత్ ఫెడరేషన్ దృష్టికి చేరింది. బాధిత మహిళ ఫిర్యాదు మేరకు మంగళవారం ఫెడరేషన్ నాయకులు గ్రామాన్ని సందర్శించి వివరాలు పరిశీలించారు. యానాదుల (గిరిజన) యూత్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు యందేటి వెంకటసుబ్బయ్య మాట్లాడుతూ "గిరిజనులకు చెందిన భూములపై అక్రమాలు జరుగుతున్నప్పుడల్లా నిశ్శబ్దంగా ఉండేది లేదు. యాకసిరి కళ్యాణికి న్యాయం జరిగే వరకు మా పోరాటం కొనసాగుతుంది" అని స్పష్టంగా ప్రకటించారు. ఒంటరి మహిళపై జరుగుతున్న అన్యాయం తక్షణం ఆగాలని, సంబంధిత అధికారులు విచారణ చేసి భూమిని తిరిగి అప్పగించే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు కొమరగిరి వెంకట ప్రసాద్, బాపట్ల జిల్లా అధ్యక్షులు చౌటూరి రమేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి గంధళ్ల నరేష్, గుంటూరు జిల్లా అధ్యక్షులు కొమరగిరి సూరిబాబు పాల్గొని బాధిత కుటుంబానికి మద్దతు ప్రకటించారు.

జెండర్ పోస్టర్స్ ఆవిష్కరణ

విశాలాంధ్ర - రేపల్లె : జెండర్ ఆధారిత వివక్షకు వ్యతిరేకంగా జాతీయ ప్రచారాన్ని నిర్వహించడం జెండర్ సమానత్వం కోసం మంగళవారం జెండర్ క్యాంపైనింగ్ ప్రారంభంలో భాగంగా నియోజకవర్గ స్థాయిలో మండల సమైక్య ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జెండర్ పోస్టర్స్‌ని టిడిపి నేత అనగాని శివప్రసాద్ చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది. టిడిపి నాయకులు కోలసాని రాము, ధర్మ తేజ, రవిశంకర్, చిరంజీవి, ఏపిఎం, సీసీలు, గ్రామ సంఘం అధ్యక్షులు, వివోఏలు పాల్గొన్నారు.

ఎస్టీయూ నూతన కార్యవర్గం ఎన్నిక

విశాలాంధ్ర-మద్రిపూడి : రాష్ట్రోపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం మండలంలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. యూనియన్ జిల్లా అధ్యక్షులు కె.ఎర్రయ్య ఆధ్వర్యంలో అగ్రహారం, కెల్లంపల్లి, శివరాయునిపేట, కాకర్ల, చిమట జువ్విగుంట, తంగెళ్ల ,ధర్మవరం గ్రామాలలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత ఉన్నత పాఠశాలలను సందర్శించి ఉపాధ్యాయుల సమస్యలను అడిగి తెలుసుకోవడం జరిగింది. జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ ఎర్రయ్య మాట్లాడుతూ ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ నుండి మినహాయింపు ఇవ్వాలని, జిల్లాలో ఉన్న ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించేందుకు జిల్లా విద్యాశాఖ అధికారి ఉపాధ్యాయ సంఘాలతో సమావేశం ఏర్పాటు చేయాలని కోరారు. ప్రావిడెంట్ ఫండ్ బకాయిలు, పి ఎఫ్ బకాయిలు చెల్లించాలని మెడికల్ రీయంబర్స్‌మెంట్ బిల్లులు పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు. అనంతరం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో జరిగిన కార్యవర్గ సమావేశంలో మండల శాఖ నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. మండల శాఖ అధ్యక్షులుగా అల్లడి బాబురావు, ప్రధాన కార్యదర్శిగా ఓ వెంకటేశ్వర్లను ఆడహాక్ బాడి ఎన్నిక జరిగింది.

బిఎల్వోలు మ్యాపింగ్ చేయాలి

విశాలాంధ్ర - దర్శి: 2002 -2025 ఓటర్లను మ్యాపింగ్‌నకు సంబంధించి ప్రతి బిఎల్ఓ ఇంటింటికి తిరిగి ప్రోజిని ఓటర్లను మ్యాపింగ్ నకు సంబంధించి ఇంటింటికి తిరిగి ప్రోజిని సంతానం మ్యాపింగ్ చేయాలని దర్శి ఇఆర్ఓయస్. జాన్సన్ తెలిపారు. తేది మంగళవారం దర్శి తహశీల్దారు వారి కార్యాలయం నందు అన్ని రాజకీయ పార్టీ ప్రతినిధులు మరియు అధికారులతో నియోజకవర్గ స్థాయిలో పొలిటికల్ పార్టీ మీటింగ్ నిర్వహించారు. 2002 నందు ఓటు హక్కు కలిగిన వారి యొక్క సంతానం 2025 నందు కలిగిన వారిని విచారించి ప్రోజిని మ్యాపించేయాలని, అన్ని రాజకీయ పార్టీల ప్రతినిధులు సహకరించాలని అన్నారు. దర్శి తహశీల్దారు యమ్ శ్రావణ కుమార్ మాట్లాడుతూ ఓటర్ల మ్యాపింగ్ జరుగుతున్నందున బియల్వోలు జాగ్రత్త గా పరిశీలించి, ఎలాంటి తప్పులు జరగకుండా, ప్రోజిని మ్యాపింగ్ చేయాలని కోరారు. ఈ సమావేశంలో ముండ్లమూరు, తాళ్ళూరు, దొనకొండ, కురిచేడు తహశీల్దార్లు, ఎన్నికల డిప్యూటి తహశీల్దారు టి. దేవప్రసాద్, సీనియర్ అసిస్టెంట్ శ్రీనివాస ప్రసాద్ పాల్గొన్నారు.

మహిళలకు జండర్‌పై అవగాహన

విశాలాంధ్ర - తర్లుపాడు : వెలుగు డిఆర్డిఎ ఆధ్వర్యంలో మంగళవారం తర్లుపాడు మండల కేంద్రంలోని మండల సమాఖ్యలో మండలంలోని ఎమ్ఎస్,వివో, ఓబిలు అందరికీ జాతీయ ప్రచారం -జండర్ సమానత్వం కోసం అనే కార్యక్రమమును ఏర్పాటు చేసినట్లు వెలుగు ఏపిఎం రమేష్ తెలిపారు. ఆయన మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో అందరు మహిళలకు జండర్ పట్ల అవగాహనా కల్పించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్ అధ్యక్షురాలు రంగ రత్నమ్మ,దొండపాటి పార్వతమ్మ,రాజరపు ఈశ్వరమ్మ, సీసీలు రంగయ్య,ఎల్సి నాగభూషణం పాల్గొన్నారు.

మహిళల పురోగతితోనే సమాజ అభివృద్ధి

విశాలాంధ్ర - నిజాంపట్నం : మహిళల పురోగతితోనే సమాజ అభివృద్ధి సాధ్యం అవుతుందని ఎంపీడీవో ఎన్.నాగలక్ష్మి అన్నారు. నిజాంపట్నం మండల సమైక్య కార్యాలయంలో మంగళవారం ఏపీఎం మస్తాన్ రావు అధ్యక్షతన జెండర్ సమానత్వం కోసం కార్యక్రమంలో భాగంగా జెండర్ ఆధారిత హింస, వివక్ష నిర్మూలన, మహిళల ఆర్థిక సాధికారతపై నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎంపీడీవో ఎన్.నాగలక్ష్మి హాజరై మాట్లాడారు. మహిళలు ఆర్థికంగా, సామాజికంగా ముందుకు వచ్చినప్పుడే కుటుంబం, సమాజం నిజమైన అభివృద్ధి దిశగా సాగుతుందని చెప్పారు. మహిళలకు గౌరవం, వారికి భద్రత, అవకాశాలు కల్పన, ప్రోత్సాహం - గుర్తింపు కల్పించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని చెప్పారు. ఈ సందర్భంగా లింగ అసమానతలపై అవగాహన, మహిళల సురక్షిత గమనాల ప్రోత్సాహం, కుటుంబంలో మహిళల ఆర్థిక పాత్ర, అన్ని రంగాల్లో మహిళల పాల్గొనడం, మహిళల సమస్యల పరిష్కారం వంటి అంశాలపై చర్చించారు. అనంతరం లింగ సమానత్వంపై అవగాహన ర్యాలీ నిర్వహించి ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో అర్డబ్ల్యుఎస్ ఎస్ఈ అనంతరాజులు, మండల విద్యా శాఖ అధికారులు ఆర్.శోభా చంద్, జి.శేషు గోపాలం, సీసీలు శేషగిరి, గాంధీ, శేషావతారం, బాబురావు, అకౌంటెంట్ నాగలక్ష్మి, ఐసీడీఎస్ సూపర్వైజర్, మహిళా పోలీసులు, గ్రామసంఘాల అధ్యక్షులు పాల్గొన్నారు.

ఎస్టీయూ నూతన కార్యవర్గం ఎన్నిక

విశాలాంధ్ర-మద్రిపూడి : రాష్ట్రోపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో మంగళవారం మండలంలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. యూనియన్ జిల్లా అధ్యక్షులు కె.ఎర్రయ్య ఆధ్వర్యంలో అగ్రహారం, కెల్లంపల్లి, శివరాయునిపేట, కాకర్ల, చిమట జువ్విగుంట, తంగెళ్ల ,ధర్మవరం గ్రామాలలోని ప్రాథమిక, ప్రాథమికోన్నత ఉన్నత పాఠశాలలను సందర్శించి ఉపాధ్యాయుల సమస్యలను అడిగి తెలుసుకోవడం జరిగింది. జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ ఎర్రయ్య మాట్లాడుతూ ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ నుండి మినహాయింపు ఇవ్వాలని, జిల్లాలో ఉన్న ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించేందుకు జిల్లా విద్యాశాఖ అధికారి ఉపాధ్యాయ సంఘాలతో సమావేశం ఏర్పాటు చేయాలని కోరారు. ప్రావిడెంట్ ఫండ్ బకాయిలు, పి ఎఫ్ బకాయిలు చెల్లించాలని మెడికల్ రీయంబర్స్‌మెంట్ బిల్లులు పరిష్కరించాలని ప్రభుత్వాన్ని కోరారు. అనంతరం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో జరిగిన కార్యవర్గ సమావేశంలో మండల శాఖ నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. మండల శాఖ అధ్యక్షులుగా అల్లడి బాబురావు, ప్రధాన కార్యదర్శిగా ఓ వెంకటేశ్వర్లను ఆడహాక్ బాడి ఎన్నిక జరిగింది.

రైతు అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యం

టీడీపీ నియోజకవర్గ ఇన్చార్జి గూడూరి ఎరిక్షన్ బాబు

విశాలాంధ్ర-యర్రగొండపాలెం : రైతు అభివృద్ధే ప్రభుత్వ లక్ష్యమని టీడీపీ నియోజకవర్గ ఇన్చార్జి గూడూరి ఎరిక్షన్ బాబు అన్నారు. ప్రభుత్వం రైతుల కోసం అమలు చేస్తున్న పథకాలు వివరించడం, రసాయనిక ఎరువులు వాడకం తగ్గించి ప్రకృతి వ్యవసాయం వలన కలిగే ప్రయోజనాలు వివరిస్తూ, ప్రకృతి వ్యవసాయం వైపు రైతులు మొగ్గు చూపే విధంగా చేయడం, రైతుల వద్ద ఏంత్ర పరికరాలు వాడుకలో ఉన్నాయి వారికి అవసరమైన యంత్ర పరికరాలు గురించి తెలుసుకొని ప్రభుత్వానికి తెలియజేయడం, రైతుల వద్ద నుండి సలహాలు సూచనలు తీసుకుని ప్రభుత్వానికి తెలియజేయడం జరుగుతుంది. దీనిలో భాగంగా ఈరోజు యర్రగొండపాలెం సహాయ వ్యవసాయ సంచాలకులు వెంకటరమణ, ఎంపిడివో శ్రీనివాసరావు, యర్రగొండపాలెం ఉద్యాన అధికారి పి.ఆదిరెడ్డి ఆధ్వర్యంలో గోళ్ళవిడిపి గ్రామంలో రైతన్నా మీకోసం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గూడూరి ఎరిక్షన్ బాబు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రానున్న ఐదు సంవత్సరాలలో రైతును రాజును చేసేందుకు ఐదు విధానాలతో కార్యాచరణ అమలు చేస్తున్నారు. అవి నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటలు, అగ్రిటెక్, ఫుడ్ ప్రాసెసింగ్, ప్రభుత్వం నుంచి మద్దతు. ఈ ఐదు విధానాలతో రైతులను సంక్షోభం నుంచి సంక్షేమం దిశగా అడుగు వేసేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. రైతులకు పెట్టుబడి సాయంగా అన్నదాత

సుఖీభవ పీఎం కిసాన్ పథకం కింద రెండు విడుతలల్లో 14 వేల రూపాయలు ఇవ్వడం జరిగింది. అదేవిధంగా సూక్ష్మ బిందు సేద్యం ద్వారా రైతులకు 90 శాతం రాయితీపైన డ్రిప్పులు, స్ప్రింక్లర్లు ఇవ్వడం జరిగింది. ముందు కూడా రైతులకు ఎంతో తోడ్పాటును అందిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ చేకూరి సుబ్బారావు, మండల అధ్యక్షులు చిట్యాల వెంగళరెడ్డి, సచివాలయ సిబ్బంది, గ్రామ నాయకులు, రైతులు పాల్గొన్నారు.

విద్యతో పాటు నైతిక విలువలు ఉండాలి

విశాలాంధ్ర-పామూరు : విద్యతో పాటు నైతిక విలువలు కలవరించుకోవాలని మానవత సంస్థ అధ్యక్షులు వెండిదండి వెంకటేశ్వర రెడ్డి అన్నారు. మంగళవారం మండలం లోని చిలంకూరు, వీరభద్రపురం ఉన్నత పాఠశాలల్లో విద్యార్థులకు నైతిక విలువలపై అవగాహన కల్పించడం జరిగింది. విద్యార్థి దశ నుంచే మానవత్వపు లక్షణాలు అలవర్చుకోవాలని తెలిపిరి తల్లిదండ్రులు, గురువులు, పెద్దల పట్ల గౌరవం తో మెలగాలని పేదలు, వృద్ధులు, దివ్యాంగులకు అవసరమయిన సహాయం చేయాలని సూచించారు. మానవసేవే మాధవసేవ అనే సూక్తిని ఆచరించాలన్నారు. అన్ని జీవులపట్ల ప్రేమ దయ జాలి కలిగి ఉండాలన్నారు. పర్యావరణ పరిరక్షణ పై అవగాహన కల్పించారు. జరిగింది. ఈ కార్యక్రమం లో మానవత సంస్థ కార్యదర్శి తూడ్డేడి వెంకటేశ్వర రావు, కన్వీనర్ తోట రమేష్, విద్యా కార్యదర్శి సేగు కృష్ణయ్య, పూర్వ అధ్యక్షులు పోలక తిరుపతి రెడ్డి, మెడబలిమి ముసలయ్య, ప్రధానోపాధ్యాయులు సిహెచ వెంకటేశ్వర్లు, సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తప్పనిసరిగా భూసార పరీక్షలు చేయించుకోవాలి : శాస్త్రవేత్త రమేష్

విశాలాంధ్ర-కురిచేడు : మండలంలోని పొట్లపాడు, పడమర వీరాయపాలెం, గ్రామాలలో రైతన్న మీకోసం ప్రోగ్రాం మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దర్శి కృషి విజ్ఞాన కేంద్రం ప్రోగ్రాం కోఆర్డినేటర జి రమేష్ మాట్లాడుతూ ప్రస్తుతం కంది పంట కల్లె మరియు పూత ప్రారంభ దశలో ఉందని ఈ దశలో వేప గింజల కషాయము లేదా వేప నూనె పిచికారి చేసుకున్నట్లయితే, రెక్కల పురుగు గుడ్లు పెట్టకుండా నివారించి పురుగు ఉధృతిని తగ్గించవచ్చునని తెలిపారు. రైతులు సాంప్రదాయ పద్ధతిలో కాకుండా అధునాతన సాంకేతిక పద్ధతులను ఉపయోగించి వ్యవసాయం చేయడం వలన రైతుకు నికర ఆదాయం మిగులుతుందని తెలిపారు, రైతులు తప్పనిసరిగా భూసార పరీక్షలు చేయించుకొని అందులో వచ్చిన ఫలితాల ఆధారంగా ఎరువులను వాడినట్లయితేనాణ్యమైన అధిక దిగుబడి పొందదంతో పాటు ఖర్చు తగ్గి భూసారం కూడా పెరుగుతుందని తెలిపారు, రసాయనిక ఎరువులు ఉపయోగించవద్దని సూచించారు, ప్రస్తుత ఉన్నటువంటి పరిస్థితులలో చిరుధాన్యాలకు ఎక్కువ డిమాండ్ ఉండటం వలన రైతులు ఎక్కువగా చిరుధాన్యాలు సాగు చేసి ప్రాసెసింగ్ చేసి అమ్ముకోవడం ద్వారా ఎక్కువ నికర ఆదాయం రైతుకు మిగులుతుందని తెలియజేశారు మండల వ్యవసాయ అధికారి బి సంపత్ కుమార్ మాట్లాడుతూ రైతన్న మీకోసం యొక్క ముఖ్య ఉద్దేశము అలాగే రైతుకు నికర ఆదాయం పెంచడానికి అనుసరించవలసిన ఐదు సూత్రాలను గురించి రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు వి మల్లికార్జున నాయక్, పి రవీంద్ర మరియు గ్రామంలోని రైతులు పాల్గొనడం జరిగింది.

జాతీయ స్థాయి పోటీలలో స్మార్ట్ జెన్ విద్యార్థుల ప్రతిభ

విశాలాంధ్ర - సింగరాయకొండ : డా,, బిఆర్ అంబేద్కర్ భవన్ నందు ఈ నెల 23 న జరిగిన 12 వ జాతీయ కరాటే, కుంపు ఫైకాండో, ఓపెన్ ఛాంపియన్షిప్ లో కేంద్ర మండల సింగరాయకొండ లోని స్మార్ట్ జెన్ గ్లోబల్ స్కూల్ విద్యార్థులు ఉత్తమ ప్రతిభను కనపరిచి విజయభేరి మోగించారని పాఠశాల కరస్పాండెంట్ డా, గీతారాణి మంగళవారం ఒక ప్రత్యేక సమావేశంలో తెలిపారు. కట్ట విభాగంలో దీపక్ గౌడ ఫైట్ ప్రైస్, 12 సంవత్సరాల లోపు విద్యార్థులైన దక్ష్ బక్ష్, శ్రేయాన్ బక్ష్, ఫస్ట్ ప్రైజ్ లు సాధించినట్లు స్మార్ట్ జెన్ గ్లోబల్ స్కూల్ కరస్పాండెంట్ డాక్టర్ గీతారాణి తెలిపారు. ఈ నేపథ్యంలో దక్ష్, శ్రేయాన్ మరియు దీపక్ గౌడ లకు జరిగిన అభినందన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ విద్యార్థులు ప్రతిభను కేవలం విద్యలోనే కాకుండా వివిధ రంగాలలో వారిలో ఉన్న నైపుణ్యాలను గురించి ప్రోత్సహిస్తే వారి శారీరిక, మానసిక వికాసం పెంపొందించబడి, గొప్ప వ్యక్తులుగా తీర్చబడుతారని, ఇంకా అనేక విజయాలు సాధించాలని విద్యార్థులను అభినందిచారు.

రైతన్నా... మీకోసం కార్యక్రమం

విశాలాంధ్ర-నాగులుప్పలపాడు : రైతన్నా - మీకోసం కార్యక్రమం ఓబన్నపాలెం గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎంపీడీవో రవికుమార్, వ్యవసాయ అధికారి వెంకటరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైతులు మండవ. వెంకటేశ్వర్లు, మండవ. హరిబాబు కట్టా. కోదండరామయ్య, పోకూరి. రామలింగేశ్వరరావు తదితర రైతులతో వ్యవసాయ, అనుబంధరంగ కార్యకలాపాలు గురించి ఎంపీడీవో తెల్ల. రవి కుమార్, వ్యవసాయ అధికారి పోతినేని. వెంకటరావు చర్చించారు.వారి వెంట అగ్రికల్చర్ అసిస్టెంట్ జెన్నిత్ ప్రసన్న పలువురు విలేజ్ టీమ్ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి సందేశాన్ని చదివి వినిపించారు. అంతరం ప్రభుత్వ రైతులు కోసం తీసుకుంటున్న వివిధ చర్యలు పథకాలు గురించి వ్యవసాయ అధికారి వెంకటరావు వివరించారు. కొందరు రైతులు మాట్లాడుతూ తెల్ల సెనగలు గిట్టుబాటు ధర లేనందున 2018 నుంచి కోల్డ్ స్టేజిలో మగ్గిపోతున్నాయని, పొగాకు కూడా రైతుల వద్ద ఉన్న మొత్తాన్ని కొనుగోలు చేయనందున కొంత మంది తక్కువ ధరలకే అమ్ముకోవాల్సిన పరిస్థితి వచ్చిందని వాపోయారు. బ్లాక్ బార్లీ నువ్వులుకు గిట్టుబాటు ధరలు లేవని తెలియజేశారు. ఆంధ్రప్రదేశ్ అగ్రికల్చర్ ఇన్ఫర్మేషన్ మేనేజ్మెంట్ సిస్టం యాప్ ను రైతుల మొబైల్ ఫోన్ నందు డౌన్లోడ్ చేయడం జరిగింది.

మార్కాపురం జిల్లాకు ముఖ్యమంత్రి ఆమోదం

నెరవేరనున్న పశ్చిమ ప్రకాశం ప్రజల ఆకాంక్ష

విశాలాంధ్ర-మార్కాపురం : ఆర్థికంగా, రాజకీయంగా, సామాజికంగా అన్ని రంగాల్లో అనేక దశాబ్దాలుగా వెనుకబడిన ప్రాంతంగా నోచుకున్న పశ్చిమ ప్రకాశం ప్రత్యేక జిల్లా కానుంది. మార్కాపురాన్ని జిల్లా కేంద్రంగా ఆమోదిస్తూ మంగళవారం అమరావతిలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన జరిగిన మంత్రివర్గ ఉప సంఘంలో ఆమోదం లభించింది. గత ఎన్నికల ముందు నాడు టీడీపీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఎన్నికల ప్రచారంలో భాగంగా పశ్చిమ ప్రాంతంలో పర్యటించిన సమయంలో తాము అధికారంలోకి వస్తే వెనుకబడిన ఈ ప్రాంతాన్ని మార్కాపురం జిల్లాగా ఏర్పాటు చేస్తానని ప్రజలకు వాగ్దానం చేయడం జరిగింది. ఇచ్చిన మాట ప్రకారం సంవత్సరమున్నర కాలంలోనే ముఖ్యమంత్రి చంద్రబాబు మార్కాపురం జిల్లాకు గ్రీన్ సిగ్నల్ ఇవ్వడం పట్ల ఈ ప్రాంత ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. వర్షాధారం తప్ప మరో నీటి ప్రత్యామ్నాయం లేని పశ్చిమ ప్రకాశం గత ఏడు దశాబ్దాలుగా వెనుకబాటు తనానికి గురవుతూనే ఉంది. ఇటువంటి ప్రాంతాన్ని మార్కాపురం జిల్లాగా ఏర్పాటు చేయాలని టీడీపీ, సీపీఐ, సీపీఎం, బీజేపీ, ఆమ్ఆద్మీ పార్టీ తదితర పార్టీలతో పాటు ఏపీయూడబ్ల్యూజే, ప్రెస్క్లబ్, పలు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన, పోరాటాలు నిరాహారదీక్షలు చేపట్టిన విషయం అందరికీ తెలిసిందే. జిల్లా కేంద్రంగా కానున్న మార్కాపురం పట్టణంలో ఇప్పటికే పలు జిల్లా కార్యాలయాలు ఇక్కడ ఉండటం విశేషం. జిల్లా కోర్టు, రిజిస్టర్ ఆఫీసు తదితర ఆఫీసులు మార్కాపురంలో ఉన్నాయి. మార్కాపురం జిల్లా ఏర్పాటుకు మంత్రివర్గం ఉపసంఘం ఆమోదం తెలపడం పట్ల జిల్లా కోసం ఉద్యమించిన టీడీపీ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన వాగ్దానం మేరకు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రత్యేక శ్రద్ధ తీసుకొని మార్కాపురాన్ని జిల్లాగా ఏర్పాటు చేయడం హర్షణీయమని అన్నారు. వెనుకబడిన పశ్చిమ ప్రాంతం అభివృద్ధి పట్ల ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రత్యేక శ్రద్ధ కనపరుస్తున్నారని అన్నారు. పశ్చిమ ప్రకాశం ప్రజల ఆశాజ్యోతి పూలసుబ్బయ్య వెలుగొండ ప్రాజెక్టు నిర్మాణ పనులను కూడా పూర్తి చేసి త్వరలో కృష్ణా జలాలను ప్రజలకు అందించే సమయం ఎంతో దూరంలో లేదని ఆయన అన్నారు.

ఎస్సై వెంకటేశ్వర నాయక్ ను సన్మానించిన హైకోర్టు న్యాయవాది వినోద్ కుమార్

విశాలాంధ్ర-సిఎస్ పురం : మండల కేంద్రంలోని సి ఎస్ పురం పోలీస్ స్టేషన్ లో మంగళవారం ఎస్సై వెంకటేశ్వర నాయక్ ను ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయవాది గూడూరి వినోద్ కుమార్ మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయనకు శాలువా కప్పి సన్మానం చేశారు. పోలీస్ విభాగం ప్రజాసేవలో చూపుతున్న నిబద్ధతను ప్రశంసిస్తూ న్యాయవాది వినోద్ కుమార్ అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పాస్టర్ గూడూరి సదానందం, పండిటి ఏసురత్నం, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.